

## బెట్టింగ్ విష చక్రం

బెట్టింగ్ అన్నది ఒక విష చక్రం.. అందులో చిక్కుకుంటే అంతే సంగతులని.. తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్ వల్ల కుటుంబాలు కూడా నష్టపోతాయని చెప్పారు. బెట్టింగ్ యాప్స్‌పై ప్రజలకు అవగాహన వచ్చినప్పుడే వాటిని అరికట్టగలమని అభిప్రాయపడ్డారు. గతంలో లోన్ యాప్స్, మల్టీ లెవల్ మార్కెటింగ్, మైక్రో ఫైనాన్స్ వంటి వాటిపై పోరాటం చేశానని గుర్తు చేశారు. 'సురేఖ వాణి కుమార్తెతో పాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే అందరిపైనా కేసులు నమోదు చేయాలి. సన్నీ యాదవ్ లాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. ఈజీ మనీ మాయలో జీవితాలు నాశనం అవుతున్నాయి. బెట్టింగ్ అన్నది ఒక రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు.. ఇది దేశానికి సంబంధించిన సమస్య. దీనిపై అందరూ కలిసి పోరాడాలి' అని సజ్జనార్ స్పష్టం చేశారు.

సోమవారం
హైదరాబాద్
17.03.2025

సంపుటి : 15 సంచిక: 188
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# విమర్శలను స్వాగతిస్తా

- అది ప్రజాస్వామ్యం ఆత్మ అని నా విశ్వాసం
- పాక్‌తో శాంతికోసం యత్నిస్తే.. నమ్మక ద్రోహమే ఎదురైంది
- భారత శాంతి సందేశం ప్రపంచమంతటా ప్రతిధ్వనిస్తోంది
- భారత్‌చైనా మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మేం కోరుకుంటాం
- దేశమే ప్రధానమని ఆర్ఎస్ఎస్ బోధిస్తుంది
- ఆ గొప్ప సంస్థ నుంచి ఎన్నో విలువలు నేర్చుకున్నా
- పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**చట్టం ఢిల్లీ:** పాకిస్థాన్‌తో శాంతి కోసం ప్రయత్నాలు చేసినప్పుడల్లా శతృత్వం, నమ్మక ద్రోహమే ఎదురయ్యాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో పాడ్‌కాస్ట్‌లో అనేక అంశాలపై మాట్లాడిన ప్రధాని.. పాక్, చైనాలతో భారత్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత్, పాక్‌లు కొత్త అధ్యయనాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో 2014లో నా ప్రమాణస్వీకార కార్యక్రమానికి నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించా. శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నం చేసిన ప్రతిసారి శత్రుత్వం, మోసమే ఎదురైంది. ఇప్పటికీ నిర్ణయం వారి చేతుల్లోనే ఉంది. శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నా'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ ప్రజలు శాంతి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, కలహాలు, అశాంతితో వారు అలసిపోయారన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ఎంతోమంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**పోటీతత్వం చెడు కాదు..**

గతంలో ఎన్నడూ లేని విధంగా దౌత్యపర సంకేతాలు ఇచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. విదేశాంగ విధానంపై గతంలో తన విధానాన్ని ప్రశ్నించినవారు.. సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడాన్ని చూసి ఆశ్చర్యపోయారని గుర్తుచేశారు. భారత విదేశాంగ విధానం ఎంత పటిష్ఠంగా ఉందో చెప్పడానికి ఇదో నిదర్శనమన్నారు. శాంతి, సామరస్యానికి భారత్ నిబద్ధతతో ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపిందని, అయినప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోయామని అన్నారు.విభేదాలు వివాదాలుగా మారకుండా చూసుకోవడంపైనే తమ దృష్టి ఉంటుందని, అసమ్మతికి బదులు చర్చలకే తాము ప్రాధాన్యం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడుతూ.. భారత్, చైనాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకెళ్లాలని కోరకుంటున్నామని అన్నారు. పోటీతత్వం చెడు కాదని, అది ఎన్నడూ సంఘర్షణకు దారి తీయకూడదన్నారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఇరు దేశాల సహకారం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాను విమర్శలను స్వాగతిస్తానని, అవి మరింత నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. 'నా శక్తి పేరులో లేదు. 140 కోట్ల మంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉంది. మా నాన్న టీ దుకాణానికి వచ్చే వారిని చూసి నేనెంతో నేర్చుకున్నా. వాటినే నా ప్రజా జీవితంలో అమలు చేస్తున్నా. దేశమే ప్రధానమని ఆర్ఎస్ఎస్ బోధిస్తుంది. మానవ సేవే మాధవ సేవ. ఆ గొప్ప సంస్థ నుంచి ఎన్నో విలువలను నేర్చుకున్నా. నేను ప్రపంచ నేతలతో చేయి కలిపినప్పుడు.. అది మోదీ చేస్తున్నది కాదు. 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్లే. శాంతి గురించి మేం మాట్లాడినప్పుడు.. ప్రపంచం మా మాట వింటుంది. ఎందుకంటే గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ జన్మించిన నేల ఇది.' అని ప్రధాని అన్నారు.


# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్

- కేసీఆర్ తెలంగాణ జాతిపిత అయితే.. రేవంత్ రెడ్డి బూతుపిత
- ఆయన మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు
- కేసీఆర్ పదవి కోసం కేటీఆర్, నేను పదవుల కోసం పోటీపడతామా?
- రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారు
- మాకు కుమ్ములాటలు లేవు.. దింపుడుకళ్లం ఆశలు పెట్టుకోకు
- శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను, నిన్ను దించడానికి పోటీ పడుతాం
- నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద 2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం
- రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నిన్ను విడిచిపెట్టాం
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు. రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు.


**ఒకే మాట, ఒకే బాట..**

'అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు రేవంత్ రెడ్డి. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం. నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద 2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతాం. రైతుబంధు వేసే దాకా పోటీ పడి నీ వెంట పడుతాం. మాకు కుమ్ములాటలు లేవు.. దింపుడుకళ్లం ఆశలు పెట్టుకోకు. వి ఆల్ ఆర్ వన్.. బీఆర్ఎస్ నాయకులది, కార్యకర్తలది ఒకే మాట, ఒకే బాట.. మా మాట కేసీఆర్ మాట.. మా బాట కేసీఆర్ బాట. మా అందరి ఆశయం తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే. నువ్వు దింపుడకళ్లం ఆశలు పెట్టుకోకు రేవంత్ రెడ్డి' అని హరీశ్‌రావు చెప్పారు.



**రాజీనామా చేశా..**

విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు. రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్‌తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు.



# రోబోలతో సెర్చ్ ఆపరేషన్

- ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో 12 ఏజెన్సీలతో 650 మంది షిప్టుల వారిగా రెస్క్యూ
- ఇప్పటికీ ఒక మృతదేహం మాత్రమే లభ్యం..
- మిగిలిన ఏడు మృతదేహాల కోసం సహాయక చర్యలు
- జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ సూచించిన డీ1 నుంచి డీ2 అనుమానిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు
- తవ్వకాలకు రోబోలను ఉపయోగించాలని అధికారుల నిర్ణయం

**చట్టం , మహబూబ్ నగర్:** ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం 23 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కేవలం ఒక మృతదేహం మాత్రమే లభ్యం అయింది. మిగిలిన ఏడు మృతదేహాల కోసం నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 12 ఏజెన్సీలకు చెందిన 650 మంది సభ్యులు షిఫ్టుల వారిగా సహాయక చర్యలు చేపడుతున్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద భారీగా ఉబికి వస్తున్న ఊటనీరు పనులకు ఆటంకంగా మారింది. రోబోల వినియోగంతో సహాయక చర్యలు ముమ్మరం అవుతాయని భావిస్తున్నా ఇంకా రోబోల పని ప్రారంభం కాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబోలు మూడింటిని వినియోగించనున్నారు. ఒక్కో మిషన్ నిమిషానికి వెయ్యి క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బురద, మట్టిని తొలగిస్తోంది. మానవుల కంటే 15 రెట్లు అధికంగా ఈ రోబోల పని చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. టన్నెల్ ప్రమాద జీరో పాయింట్ వద్ద 50 మీటర్ల పరిధిలో ప్రమాదకరంగా ఉండటంతో అక్కడ ఈ రోబోలు వినియోగించాలని నిర్ణయించారు. రోబోలు సమర్ధవంతంగా పనిచేసేందుకు కావాల్సిన అదనపు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ సూచించిన డీ1 నుంచి డీ2 అనుమానిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతున్నారు. అయినా మృతదేహాల ఆచూకీ లభించడం లేదు. గడిచిన 23 రోజులుగా తమ వారి ఆచూకీ కోసం ఓవైపు జార్ఖండ్ పంజాబ్ జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన బాధిత కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. భారీగా ఊరుతున్న సీపేజ్ వాటర్ బురదను తొలగించడం కష్టంగా మారింది. దక్షిణ మధ్య రైల్వే వారి సహకారంతో ప్లాస్మా కట్టర్స్ థర్మల్ కట్టర్‌స్‌తో టిబిఎం మిషన్ విభాగాలను కట్ చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపిస్తున్నారు మొత్తంగా సహాయ చర్యలు ముమ్మరం చేసినా భారీగా పేరుకుపోయిన శిథిలాలు బురద ఊట నీరుతో సహాయక చర్యలకు అడుగడుగున ఆటంకాలు ఎదురవుతున్నాయి.

# నేడే 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త స్కీమ్ ను పట్టాలెక్కించనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేయనుంది. ఇందుకోసం రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. యువత కోసం తీసుకువస్తున్న రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు సంబంధించిన వివరాలను ప్రభుత్వం వెల్లడించింది. రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు రూ.3 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించింది. ఈ స్కీమ్ కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఆన్ లైన్ ద్వారా చేసుకోవాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ కార్పొరేషన్లు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేశాయి. ఈ పథకం అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ https://tgobmms.cgg.gov.in/ పోర్టల్‌లో పొందుపరిచినట్లు బీసీ కార్పొరేషన్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో కేటగిరీ 1, 2, 3వారీగా రుణాలు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేటగిరీ 1 కింద రూ.లక్ష వరకు రుణాలు ఇస్తారు. ఇందులో 80 శాతం రాయితీ ఉంటే మిగతా 20 శాతం లబ్ధిదారు భరించడమో లేదా బ్యాంకు అనుసంధానం యూనిట్లు ఇస్తారు. ఇక కేటగిరీ 2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో 70 శాతం వరకు రాయితీ లభిస్తుంది. కేటగిరీ3 కింద రూ.3 లక్షలలోపు రుణాలు ఇస్తారు. 60 శాతం వరకు రాయితీ అందుతుంది.

# అన్ని లెక్కలు తేలుస్తాం

**చట్టం , రాజన్న సిరిసిల్ల:** ఎన్టీఆర్, కోట్ల, నీలం, కాసు పేర్లను తొలగించే దమ్ముందా? అని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. దమ్ముంటే సీఎం రేవంత్ తన సవాల్‌పై స్పదించాలని డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు చేసిన తప్పేందని నిలదీశారు. ఆయన దేశ భక్తుడు, స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు అని గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీజేపీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించినోడు. శ్రీరాములు లాంటోళ్లు 10 మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా? ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరామలు పేరు తొలగించారు. మరి ఆ మూలాలున్న ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవ రెడ్డి, కాసు బ్రహ్మనందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తొలగిస్తారా?' అని సంజయ్ ప్రశ్నించారు.



**శ్రీలంకలా మారుస్తున్నారు..**

'కష్టపడే కార్యకర్తలకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. తెలంగాణను కాంగ్రెస్ శ్రీలంకలా మారుస్తోంది. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది. 15 నెలల్లోనే లక్షన్నర కోట్ల అప్పు చేసి.. ప్రజలపై భారం మోపుతోంది. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు భారం మోపబోతున్నారు. బీజేపీ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నయ్. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యం లేదు' అని సంజయ్ ఆరోపించారు.'అర్బన్ నక్సల్స్ చేతిలో కులగణన డేటా ఉంది. 15 నెలల్లో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేస్తారా? బీజేపీ అధికారం లోకి రాగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ లెక్కలు తెలుస్తాం. రైతు భరోసా, రుణమాఫీ పైసలన్నీ ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు రూ.2500 ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అవినీతిరహిత పాలన చేస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అట్లాకాకుండా అవినీతి, అరాచక పాలన చేస్తూ.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్రాండ్ ఇమేజ్ పేరుతో లేనిపోని కార్యక్రమాలు నిర్వహిస్తే ఏ విధంగా ఇమేజ్ పెరుగుతుంది?' అని బండి ప్రశ్నించారు. 'తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోంది. ఇవాళ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుంది. రాష్ట్రం నయాపైసా ఇస్తలే. అయినా తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేస్తున్నరు. అన్నీ మేమే ఇస్తే.. ఇగ మీరెందుకు? తప్పుకోండి. డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేస్తామో చేతల్లో చూపిస్తాం. తెలంగాణలోని ఏ గ్రామానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో.. గ్రామాల వారీగా సమగ్ర వివరాలను అందజేస్తాం. గ్రామాల్లోకి కరపత్రాలు, ఫ్లెక్సీలు వేస్తాం' అని స్పష్టం చేశారు.

# విద్యార్థి ఉద్యమాలు

- అణిచివేస్తే ఆగ్రహానికి గురికాక తప్పదు
- నిరసనలకు నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్




**చట్టం , హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు, ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని రిజిస్ట్రార్ విడుదల చేసిన సర్క్యూలర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని విడుదల చేసిన సర్క్యూలర్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలకు చిహ్నమన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించే గొంతుక అని, పీడిత, తాడిత ప్రజల ధిక్కార స్వరమన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ అని, ఎంతో మంది వీరులను సమాజానికి పరిచయం చేసిన నేల అని పేర్కొన్నారు. అటువంటి నేలపై నియంతృత్వ వైఖరితో, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఎటువంటి నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేయడం నియంత పోకడకు నిదర్శనమని మండిపడ్డారు. ఆ ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామంలో ఆదివారం రోజు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు.ఎంజిఎన్ఆర్జిఎస్ ఫండ్స్ 5 లక్షల రూపాయలతో రోడ్డు అభివృద్ధికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల చిన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోనీ ఆదివారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మార్వో సురేష్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున అప్ప ,డెలికేట్ విట్టల్ రెడ్డి ,చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ 90 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ తో పాటు ఆర్ఐ రవీందర్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యోగేష్, బిచ్కుంద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిల్ సెట్కార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, పుల్కల్ సొసైటీ చైర్మన్ భీమ్ పటేల్, సిద్ధప్ప పటేల్, మైనార్టీ నాయకుడు గౌస్ సెట్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, సీమ గంగారాం సార్, శంకర్ పటేల్ గోపాల్ పల్లి, రవి పటేల్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సి సి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గుండెకల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన మరియు సి.సి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా గ్రామానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ చౌకధర దుకాణాన్ని ప్రారంభించారు,లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎమ్మార్వో సురేష్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, డెలికేట్ విట్టల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్. మాజీ ఎంపీటీసీ రాజు పటేల్, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అనిల్ పటేల్. నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఆగస్టు 15న జెండా ఎగరేస్తాం,జనవరి 26న ఆవిష్కరిస్తాం,తేడా తెలుసుకుందాం



ప్రతి పల్లె మొదలు కొని పట్టణం వరకు జాతీయ పండుగలైన "స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవం"ఘనంగా నిర్వహించుకుంటున్నాము. అంతే కాక జూన్ 2 న తెలంగాణ అవతరణ దినోత్సవం కుడా జండా పండుగతో ఉత్సాహంగా చేసుకుంటున్నాము.అయితే జండా కట్టే విధానములో ఉన్న మార్పును చూద్దాం. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు.మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు.ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. అంటే జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు. దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు.దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు. అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు (Flag Hoisting), గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు (Flag Unfurling). ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు కనుక జెండా పండుగపై అవగాహన కల్పించడం మన బాధ్యత గా భావించాలి. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియాలి.

# మాజీ ఎంపీటీసీ ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషముపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మిక యూనియన్ నాయకుడు భూపెల్లి దత్తాద్రి తండ్రి ఉప్పల్ వాయి మాజీ ఎంపీటీసీ ఉమాదేవిగారి మామయ్య భూంపల్లి శివయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు.విషయం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని ఉమ్మడి సదాశినగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తో పాటు పలువురు బారాస నాయకులు ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు సంగి రాజలింగం బారాస నాయకులు లింబాద్రి నాయక్, ధర్మారావుపేట సురేష్, గొల్లపల్లి రెడ్డి మల్లేష్ మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీ వ్యక్తి మృతి




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శివారులోని మహిళా ప్రాంగణం వద్ద గల జాతీయ రహదారి 44 పై శనివారం రోజు రాత్రి 10 10 నిమిషాలకి కారు నెంబర్ 16 F J 4636 గలదానిని నిర్మల్ వైపు నడపుతున్న డ్రైవర్ కారుని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తనకి ఎదురుగ వెళ్తున్న మోటార్ సైకిల్ నెంబర్ AP 25 C 1082 గల దానికి వెనకాల నుండి ఢీ కొట్టడంతో మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తికి బలమైన గాయములై అక్కడికక్కడే చనిపోగా, కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న కంటైనర్కి వెనుక నుండి ఢీ కొనగా కారులో ఉన్న వారికి కూడా గాయాలైనవని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయనైనదని విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డెడ్ బాడీ ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిఐ పి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# బిచ్కుంద అంబేద్కర్ చౌరస్తాలో కేటీఆర్ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...




**చట్టం బిచ్కుంద;**కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప డెలికేట్ విఠల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కేటీఆర్ మరియు జగదీశ్వరెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగిందిబిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు.మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణ కు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు. నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు ఈ అంశాన్ని అత్యంత సీరియస్ అంశంగా పరిగణించి ఈరోజు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్, బిచ్కుంద మండల యూత్ అధ్యక్షుడు అనిల్ పటేల్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, ,బిచ్కుంద మండలం పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, నౌషా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మాజీ ఎంపిటిసి రాజు పటేల్, గోపనపల్లి శంకర్ పటేల్, రవి పటేల్, మైనార్టీ నాయకులు గౌస్ సెట్, సీమ గంగారం సార్, బొగడ మీద సాయిలు, మునీర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలి




**చట్టం ఎల్లారెడ్డి :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వైఖరి మార్చుకోకుంటే భవిష్యత్తులో పార్టీ ఉనికిని కోల్పోతారని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నేతల వైఖరి, శాసనసభాపతి దళిత స్పీకర్ పై మాజీ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ.. అత్యున్నతమైన టువంటి శాసనసభలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, స్పీకర్ ని ఏక వచనంతో సంభోదించడం సరి కాదన్నారు. దీన్ని కప్పిపుచ్చడం కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గతంలో దళితులను మోసగించినటువంటి నాయకులు హరీష్ రావు, కేసీఆర్, కేటీఆర్ నీళ్లు, నిధులు, నియామకాల పేరిట గద్దెనెక్కిన బిఆర్ఎస్ నాయకులు దళితులకు మూడెకరాల భూమి, దళిత సీఎం చేస్తానన్న బిఆర్ఎస్ నాయకులే ఈరోజు దళితుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి శాసనసభాపతి, దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ కి హెచ్చరించారు. ఇకనైనా దళితులపైన, దళిత సామాజిక వర్గాలపై ఏకవచనాలతో, అనుచిత వాక్యాలు మాట్లాడకుండా ఉండాలని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ, పార్లమెంట్ ఎలక్షన్ వచ్చేసరికి గుండు సున్నా, ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొత్తానికి పోటీ నుండే తప్పుకుందన్నారు. ఇలాగే మీ మాటల వైఖరి తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కోల్పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబ, టౌన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ జెడ్పిటిసి సామెల్, గయాజోద్దీన్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులున్నారు.

# 50 లక్షల నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో 50 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఆదివారం నాడు మండల కేంద్రంలోని రథం గల్లీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మద్నూర్ మండల కేంద్రానికి భారీగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు మద్నూర్ మండల కేంద్రానికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు అభినందనలుతెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే సన్నిహితులు సాయి పటేల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు సీనియర్ నాయకులు చౌళవార్ హనుమాన్లు మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులు రమేష్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ కొండ గంగాధర్ ప్రజ్ఞ కుమార్ కొండ రాజు హనుమంతరావు దేశాయ్ మనోహర్ దేశాయ్ జావీద్ పటేల్ సంతోష్ మేస్త్రి రచ్చ కుశాల్ అమూల్ విలాస్ బండి గోపి లక్ష్మణ్ ధైదల్ రవి రాజు గొల్ల రాములు గుత్తేదారు దేవిదాస్ పటేల్ గ్రామస్తులు రథం గల్లి వాసులు పంచాయతీరాజ్ ఏఈ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నాడు దత్తత పేరుతో దగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శ



- కొబ్బరికాయలు కొట్టి చేతులు దులిపిన గత పాలకులు
- కాగితాల్లో కోట్లు కాదు, కళ్ళ ముందే అభివృద్ధి జరగాలి.-ఎమ్మెల్యే
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి పనులకు శ్రీకారం

**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:**అభివృద్ధి పేరుతో గత పాలకులు ప్రజలను మోసం చేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అభివృద్ధి కోసం కొబ్బరికాయలు కొట్టి చేతులు దులిపే నేతను నేను కాదు. నా పనితనం కాగితాల్లో కాదు, కళ్ళ ముందే కనిపిస్తుంది. ఏడాది కాలంలో కొత్తూరు మున్సిపాలిటీలో జరిగిన మార్పులే ఇందుకు నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కుమ్మరిగూడ రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కుమ్మరిగూడ, ఫాతిమాపూర్ గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. రహదారి 24 అడుగుల వెడల్పు, రెండు కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

**దత్తత పేరుతో దగా**

"గత పాలకులు కొత్తూరు, మొగిలిగిద్దను దత్తత తీసుకున్నారు. కానీ అభివృద్ధి పరంగా ఎలాంటి పనులు జరగలేదు. కాగితాల్లో కోట్లు చూపించి, ఎన్నికల ముందు కొబ్బరికాయలు కొట్టి ప్రజలను మోసం చేశారు. కానీ ప్రజలు అన్నీ గమనించారు. నేను అలాంటి రాజకీయాలు చేయను. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్, బాల్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, విజయపాల్ రెడ్డి, చిలకమర్తి నరసింహ, హాసన్, విక్రమ్, పాశం కృష్ణ, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల సీజ్



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం దేగాం గ్రామ శివారులోని వాగులో నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న హిటాచి, ట్రిప్పర్ లను సీజ్ చేసి, అక్రమ ఇసుక తరలింపు చేస్తున్నటువంటి ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజీపి గా షబానా బేగం నియామకం



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)**కామారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీలో మహిళా అధ్యక్షురాలుగా ఉంటూ న్యాయవాదిగా సేవలు అందించిన షబానా బేగం ను తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజీపి గా నియమించినది. గత కొంతకాలంగా సమాచార హక్కు చట్టం 2005 పై అనేక అవగాహన కార్యక్రమం నిర్వహించి సామాజిక కార్యకర్తగా ఎదిగిన షబానా బేగం ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా సివిల్ కోర్టు ఏజీపి గా నియమితులైన షబానాను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు జ్ఞాపికలతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, జిల్లా మహిళా కార్యదర్శి సట్ల జమున,కార్యదర్శి అస్మ నాగిన్, కామారెడ్డి పట్టణ కార్యదర్శి జె శ్రీనివాస్,అన్వర్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ ముదిరాజ్ సంఘం పెద్ద మనుషుల సమక్షంలో వేద పండితులు బ్రహ్మశ్రీ వేదాంతం గోపికృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా ఆదివారం రోజు ఉదయం నుండి గణపతి పూజ, గౌరీ పూజ, అమ్మవారి పూజ అమ్మవారి ప్రతిష్ఠాపనకు యంత్ర ప్రతిష్ఠాపన పంచామృతాలతో దంపతులచే విశేషంగా అభిషేకాలు నిర్వహించి, పలు పూజ కార్యక్రమాలు చేసి పెద్దమ్మ తల్లి నూతన ఆలయ భూమి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ముదిరాజ్ సంఘం ఆడపడుచులు ఉదయం నుండి మంగళ హారతుతో విచ్చేసి అమ్మవారి పూజ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, పెద్ద బజార్ సంఘం అధ్యక్షులు బోండ్ల సంతోష్, రాజారామ్ నగర్ సంఘ అధ్యక్షులు ఈర్ల రవి, చైర్మన్ బోన సుమన్, జక్కం ప్రసాద్, ముద్ర సంగం కుల పెద్ద మనుషులు, కుల గౌరవ సభ్యులు, ఆలయ కమిటీ గౌరవ సభ్యులు, భక్తులందరూ పాల్గొన్నారు.

# గుడ్ల బిల్లులు, వేతన బిల్లులు తక్షణమే విడుదల చేయాలి.!

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత
- మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.!



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం కార్మికులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గుడ్ల బిల్లులు 8 నెలలుగా, వేతన బిల్లులు 3 నెలలుగా పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసి వంట నిర్వహించాల్సి వస్తోందని, వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

**ఎన్నికల హామీ అమలు చేయాలి.**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000 వేతనం అందిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, వారానికి మూడు గుడ్లు, రాగి జావ ఖర్చులకు అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు.

**కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ.!**

కార్మికుల వినతిపత్రాన్ని స్వీకరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, "మీ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు అలివేలు, శ్రీలత, శ్రీనివాస్, వసంత, సంతోష, సత్తెమ్మ, వెంకటమ్మ, అనిత, షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**చట్టం ఆర్మూర్:**హైదరాబాదులోని ఉప్పల్లో గల క్షత్రియ భవన్ లో ఆదివారం రోజు శ్రీ సోమవంశియ సహస్రర్జున క్షత్రియ, పట్కరి, ఖత్రి ప్రాంతీయ సమాజ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారంలో తెలంగాణ ప్రాంత మేనేజింగ్ కమిటీ మెంబర్ గా జేస్సు అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.

# నకిలీ జర్నలిస్టులపై కఠిన చర్యలు తప్పవు– సత్యనారాయణ

- నిజమైన జర్నలిస్టులకు గౌరవం దక్కాలి– కెపి
- నిజమైన జర్నలిస్టులకు అండగా ఉంటాం – రంగనాథ్
- ఐక్యంగా నకిలీలను ఎదుర్కొదాం – రాఘవేందర్ గౌడ్
- సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాన్ని అరికట్టాలి
- షాద్ నగర్ మెయిన్ స్ట్రీమ్ మీడియా సమావేశంలో కీలక తీర్మానాలు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** షాద్ నగర్ లో జరిగిన మెయిన్ స్ట్రీమ్ మీడియా సమావేశంలో నకిలీ జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని పలువురు జర్నలిస్టులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిజం గురించి చేసిన వ్యాఖ్యలను ప్రశంసిస్తూ, నిజమైన జర్నలిజాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

**నకిలీలను తొలగించాల్సిన అవసరం – మిద్దెల సత్యనారాయణ**

మెయిన్ స్ట్రీమ్ మీడియా అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ, నకిలీ జర్నలిస్టుల వల్ల నిజమైన జర్నలిస్టుల గౌరవం దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ లేని వ్యక్తులు జర్నలిస్టులుగా చలామణి అవుతూ మీడియా ముసుగులో అనైతిక కార్యకలాపాలు చేస్తున్నారని, వీరిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వం కలిసి నకిలీ జర్నలిస్టుల వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**విలువలను పరిరక్షించాలి – కెపి**

మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఎండి ఖాజా పాషా (కెపి) మాట్లాడుతూ, అక్షరం ముక్కరాని వారు జర్నలిస్టులుగా చలామణి అవుతుండటం దురదృష్టకరమని అన్నారు. నిజమైన జర్నలిజాన్ని పరిరక్షించేందుకు అక్రిడేషన్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అర్హత లేని వారికి మీడియా కార్డులు జారీ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**స్వీయ నియంత్రణ అవసరం – మారం చంద్రశేఖర్**

సీనియర్ జర్నలిస్టు మారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, జర్నలిస్టులు స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నకిలీ జర్నలిస్టులు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా పెరిగిపోతున్నారని, అసత్య సమాచారాన్ని ప్రచారం చేయడాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**నిజమైన జర్నలిస్టులకు అండగా ఉంటాం – రంగనాథ్**

సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్ మాట్లాడుతూ, అసలు జర్నలిస్టులకు న్యాయమైన గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీల వల్ల జర్నలిజం విలువలు తరుగుతున్నాయని, నకిలీలను బయటికి తీయాలంటే మీడియా సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**సమాజానికి బాధ్యత – సంజీవ్ కుమార్**

సీనియర్ జర్నలిస్టు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, మీడియా పేరుతో అనుభవంలేని వారు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, మీడియా సంస్థలు కలిసి నకిలీ జర్నలిస్టులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఐక్యతతో ముందుకు సాగాలి – రాఘవేందర్ గౌడ్**

జర్నలిస్టు సంఘాలకు అతీతంగా ఐక్యత సాధించాల్సిన అవసరం ఉందని రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు, నకిలీ వార్తలను అరికట్టేందుకు జర్నలిస్టు సంఘాలు పరస్పర సహకారంతో ముందుకు రావాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి

ఈ సమావేశంలో జర్నలిస్టులు బాల రాజేష్, మల్లేష్, శ్రీశైలం, ఫణీంద్ర, సాయి కుమార్ తదితరులు మాట్లాడారు. నకిలీ జర్నలిస్టులపై చర్యలు తీసుకోవడం ద్వారా నిజమైన జర్నలిజం విలువలను పరిరక్షించవచ్చని అభిప్రాయపడ్డారు. అక్రిడేషన్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నకిలీ జర్నలిస్టులను వెలికితీసేందుకు ప్రభుత్వం, మీడియా సంఘాలు కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

**జర్నలిజంలో స్వచ్ఛతకు కాలం ఆసన్నం**

మెయిన్ స్ట్రీమ్ మీడియా సమావేశంలో తీసుకున్న తీర్మానాల ప్రకారం, జర్నలిజాన్ని నకిలీ వ్యక్తుల నుండి విముక్తి చేయడానికి ప్రభుత్వం, మీడియా సంఘాలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది. నిజమైన జర్నలిజానికి గౌరవం తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగనాథ్ సంజీవ్ కుమార్ బాల రాజేష్ లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, రాకేష్, సాయి కుమార్, నరేష్, మల్లేష్, నరసింహారెడ్డి, మల్లికార్జున్, చందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ సంఘం పెద్దమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు ఆహ్వానం మేరకు బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయం పునర్నిర్మాణం సక్రమంగా జరగాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు.

## సబ్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**చట్టం, మెదక్ ప్రతినిధి :** వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మంబోజి పల్లి ఏరియాలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి విద్యుత్ శాఖ ఎస్సీ శంకరును అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. . జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 126 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగ దారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ శంకర్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి న్యాయం ఇంకెప్పుడూ ?–అభివృద్ధి హామీలు గాలిలో కలిసిపోయాయి

- అభివృద్ధి హామీలు విఫలమైతే... గ్రామాన్ని ఎవరు ఆదుకుంటారు?
- గ్రామ యువకుడు పసుపుల ప్రశాంత్
- సర్పంచ్ పొలం నీళ్లతో ఊరిని ఆదుకోవాల్సిన పరిస్థితి
- కాంట్రాక్టర్ల కన్నీళ్లు – చెల్లింపులు ఇప్పటికీ బకాయి





**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** కొందుర్గ్ మండలం లక్ష్మీదేవుని పల్లి గ్రామ పంచాయతీ ప్రజలు గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఓటేయడానికి అంగీకరించారు. గ్రామాభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై నమ్మకంతో, టీఆర్ఎస్ పార్టీ ఫండ్ నుంచి రూ. 25 లక్షలు వస్తాయని ఆశించారు. అయితే ఎన్నికల తర్వాత ఆ మాటలు గాలిలో కలిసిపోయాయి. ప్రభుత్వం నుండి నజరానా రాకపోవడంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు నిలిచిపోయాయి. గ్రామానికి తాగునీరు లేక ఇబ్బందులు ఎదురవుతుండగా, సర్పంచ్ పసుపుల నర్సింలు తన పొలంలోని బోర్ నుండి పైప్‌లైన్ వేసి గ్రామానికి నీటి సరఫరా చేపట్టాడు. ప్రభుత్వ హామీలు విఫలమైనా, తన వ్యక్తిగత నిధులతో ప్రజలకు నీళ్లు అందించడం సర్పంచ్ బాధ్యతగా స్వీకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలోని రహదారుల అభివృద్ధి కోసం యువకులు దామోదర్, శివ కలిసి ఐదులక్షల రూపాయలు ఖర్చు చేయగా, సర్పంచ్ నర్సింలు మరో ఐదులక్షలు వెచ్చించారు. అయితే మూడేళ్లు గడిచినా ఈ ఖర్చు చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. దీంతో యువకులు, సర్పంచ్ అప్పుల ఊబిలో కూరుకుపోయారు. గ్రామ అభివృద్ధికి నిధులు లేక, పంచాయతీ భవనం నిర్మాణం నిలిచిపోయింది. గ్రామంలో అంగన్ వాడి భవనాన్ని పంచాయతీ భవనంగా మార్చి ఉపయోగిస్తున్నారు. మహిళా సంఘ భవనం పరిస్థితి కూడా ఇదే. గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇప్పుడు కనీసం గ్రామస్థుల గోడును పట్టించుకోవడం లేదు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అయినా మా గ్రామాన్ని పట్టించుకుని న్యాయం చేయాలంటూ గ్రామ ప్రజలు కోరుతున్నారు. హామీలు గాలిలో కలిసిపోకుండా న్యాయం జరిగే వరకు ప్రజలు పోరాటం చేయాలని సంకల్పించారు.

## కే.టీ.ఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రోజు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు, ఆర్మూర్ మార్కెట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కే.టీ.ఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల, బి.ఆర్.ఎస్ వైఖరిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్, పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు. అలాగే గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్, ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్, తెలంగాణకు వచ్చి కేసీఆర్, అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదన్నారు. నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారన్నారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లింగ గౌడ్, మాజీ కౌన్సిలర్లు డిసిసిబి డైరెక్టర్ వాసు, జిమ్మీ రవి, ఫయాం భాయ్, కొక్కెర భూమాన్న, లింబద్రి, బబ్లూ, నారాయణ, ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నినాదాలు చేసి నిరసన తెలిపారు.

## జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండల కేంద్రంలో ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మొన్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పైన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. దళిత స్పీకర్ను ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానన్న కెసిఆర్ లకు దళితుల పట్ల ఎంత చిన్నచూపు ఉందో తెలంగాణ ప్రజలు గమనించాలి అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఎమ్మెల్యేగా పదవులు అనుభవించిన జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ కోట్ల ప్రజలు చూస్తున్న అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. దళితులని మొదటి సీఎం, దళితులకు మూడెకరాల భూమి, దళితులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తప్పుడు మాటలతో 9 సంవత్సరాలు అధికారం అనుభవించిన కెసిఆర్ అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ నాయకులు మనస్థాపంతో అసెంబ్లీలో బయట సీఎం రేవంత్ రెడ్డి, ప్రజాపాలన చూసిన తర్వాత ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు స్పీకర్ పైన మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి మీరు తక్షణమే స్పీకర్కి క్షమాపణ చెప్పకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా మీ ఇండ్లను ముట్టడిస్తారని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, జాఫర్, మాక్లూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, ఆరిఫ్, పరశురాం, జైల్ సింగ్, ఆరిఫ్, సందీప్, చిన్న, నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల సహకారంతో ఏదైనా సాధించవచ్చు

- నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జోత్స్న కు ఘన సన్మానం



**చట్టం, భైంసా :** కుటుంబ సభ్యుల సహకారంతో పాటు పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చు అని నిర్మల్ జిల్లా శాస్త్రి నగర్ లో నివాసముంటున్న గాంధారి జోత్స్న అన్నారు. ఇటీవల వెలుపడ్డ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా నాలుగవ ఉద్యోగం సాధించిన జోత్స్న దంపతులను నిర్మల్ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నూనె శ్రీనివాస్ సాగర్ అమ్ముల ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. జోత్స్న మొదటగా నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి కేంద్రంలో కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం సంపాదించారు. తర్వాత హైదరాబాదులోని టీ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. తర్వాత గ్రూప్ ఫోర్ పరీక్ష రాసి అందులో ఆదిలాబాద్ రెండవ బెటాలియన్లు జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం నిర్వహించి ప్రస్తుతం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల గ్రూపు వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. తల్లిదండ్రులు ఛాయాదేవి రాజన్నలు ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. తన భర్త ప్రభాకర్ ప్రసూతి ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి ప్రోత్సాహంతోటి నేను ఈ ఉద్యోగాలు సంపాదించానని ఆమె పేర్కొన్నారు. ఆమెను పలువురు అభినందించారు.

## పథకాలను సద్వినియోగం చేసుకుంటేనే అసలైన అభివృద్ధి సాధ్యం–ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- పోమాల్ పల్లిలో పండుగ వాతావరణంగా ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన
- హాజరైన ఎమ్మెల్యే శంకర్,మాజి జడ్పీటీసీ సభ్యురాలు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** కేశంపేట మండలం పోమాల్ పల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి మాజి జడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. ఆదర్శ గ్రామంగా ఎదగాలంటే ముందు మనం ఆదర్శంగా ఉండాలి. ప్రభుత్వాలు ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుంటేనే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. పోమాల్ పల్లి గ్రామం ఆదర్శ గ్రామంగా ఎదగడానికి అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని, అందుకోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి చందర్ కుమార్ రెడ్డి, ఎం.పీ.ఓ కిష్టప్ప, పి.ఆర్.ఏ.ఈ నర్సింగ్ రావు, హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, భాస్కర్ గౌడ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్, పర్వతాలు, రాములు, నాగేష్, ఆంజనేయులు, మండల మహిళా నాయకురాలు అనసూయ, మంజుల రాజశేఖర్, సంతాపూర్ అంజయ్య, పెంటయ్య, గోపాల్, శ్రీనాథ్, రాజేష్, సచిన్, శ్రీను, వెంకటేష్, నరేష్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, శ్రీను, అశోక్, మల్లేష్, కిషన్ నాయక్, రాజేందర్ రెడ్డి, శ్రీనాథ్, శ్రీనివాస్, చంద్ర రెడ్డి, ముత్యాల్ రెడ్డి, పర్వతాలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, జగదీశ్వర్ రెడ్డిల ధిష్టి బొమ్మా దగ్ధం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మొన్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్, పైన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆధ్వర్యంలో కెసిఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. దళిత స్పీకర్ను ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానన్న కెసిఆర్ లకు దళితుల పట్ల ఎంత చిన్నచూపు ఉందో తెలంగాణ ప్రజలు గమనించాలి అన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించిన జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ కోట్ల ప్రజలు చూస్తున్న అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. దళితులని మొదటి సీఎం, దళితులకు మూడెకరాల భూమి, దళితులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తప్పుడు మాటలతో 9 సంవత్సరాలు అధికారం అనుభవించిన కెసిఆర్ అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ నాయకులు మనస్థాపంతో అసెంబ్లీలో, బయట సీఎం రేవంత్ రెడ్డి, ప్రజాపాలన చూసిన తర్వాత ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు స్పీకర్ పైన మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి మీరు తక్షణమే స్పీకర్కి క్షమాపణ చెప్పకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా మీ ఇండ్లను ముట్టడిస్తారని హెచ్చరిస్తున్నాం, నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నిరసన



**చట్టం న్యూస్ మోస్రా :** స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మని నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోస్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తిమీర కార్ లక్ష్మణ్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు తోటరాజు, సీనియర్ నాయకులు హరి నారాయణ, చింతకుంట మాజీ సర్పంచ్ విమల లింగయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంఘం సాయిలు యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గుండు శ్రీకాంత్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి అశోక్ తిమ్మాపూర్ షికార్ నాను, సాయిలు, బాలయ్య, రాములు, సాయిలు, నరసయ్య మోహన్ చింటూ తదితరులు పాల్గొన్నారు


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం కల్లడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 201112 విద్యాసంవత్సరంలో ఎస్.ఎస్.సి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఆనందోత్సాహాలతో ఒకరినొకరు కలుసుకుని ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తోటి సహాధ్యాయులతో పాటు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి, గౌరవంగా సత్కరించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొనగా, వారంతా తమ అనుభవాలను పంచుకుని, భవిష్యత్తులో మరిన్ని సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శివ కృష్ణ, సిరికొండ మహేష్, కిట్టి, శామ్, శనిగారం మహేష్, బండారి అనిల్, రాకేష్, మనోహర్ , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి, కే.టి.అర్ ల దిష్టి బొమ్మ దగ్ధం

- తూప్రాన్ లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన



**చట్టం, మెదక్ ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్‌రెడ్డి, కే.టి.అర్ ల దిష్టి బొమ్మ దగ్ధం చేసి తూప్రాన్ లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర నాయకులు అంక్షా రెడ్డి, మనోహర బాద్ తాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటేష్, ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, అర్.చిన్న నాగరాజు గౌడ్, అనిల్, ఉమర్, హజార్, సమీర్, ఆబోతు పల్లి నర్సింలు, గుర్రం రాము, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17న గోదావరి నుండి పాదయాత్ర ప్రారంభం...




**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** సోమవారం నుండి గులాబీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా పాదయాత్రను గోదావరిఖని పక్కనే గలగల పారే గోదారమ్మ తల్లి ఒడ్డున గులాబీ శ్రేణులు మహా పాద యాత్రను ప్రారంభిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక్కడ నుండి ప్రారంభించే మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు గులాబీ శ్రేణుల దండు కంకణ బద్ధులై కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కదలి రావాలని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. మహా పాదయాత్ర ముఖ్య ఉద్దేశం పెద్దపల్లి జిల్లాలో ఉన్న గోదావరి నది జలాలను ఒడిసిపట్టి మేడిగడ్డ కాలేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం చేసి మహా అద్భుతాన్ని కల్పించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఆనాడు నిండుకుండలా గలగల పారే గోదారమ్మను చూశారు. ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత ఎండిపోతున్న గోదారమ్మ కన్నీటి గోసను తెలంగాణ ప్రజలకు కళ్లకు కట్టినట్టు వినిపించేందుకు ప్రారంభం కానున్న కాలేశ్వరం బ్యారేజీ విశిష్టతను అద్భుతాలను తెలంగాణ ప్రజలకు చెప్పేందుకు పాదయాత్రను కొనసాగిస్తామని గులాబీ శ్రేణులు పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల సంస్కృతి గ్లోబల్ పాఠశాలలో శనివారం రోజున రాత్రి పాఠశాల ద్వితీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భోగా ధరణి, వి డి సి చైర్మన్ జక్కం అశోక్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త తస్వర్ అలీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.


## సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 20 మంది విద్యార్థినిల అస్వస్థత




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల హాస్టల్ విద్యార్థినిలకు 20 మందికి పైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల లేడీస్ హాస్టల్ నందు గత రెండు రోజుల క్రితం 20 మందికి పైగా విద్యార్థినీలకు అస్వస్థత గురి కావడం జరిగిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిందా వాటర్ సమస్య వల్ల వచ్చిందా అనే విషయాన్ని తెలుసుకోవాలని వచ్చిన తల్లిదండ్రులకు కూడా హాస్టల్ యాజమాన్యం చివాట్లు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఓ విద్యార్థిని అనారోగ్యముతో కడుపునొప్పితో కళ్ళు తిరిగి పడిపోయిన కానీ పట్టించుకోలేదని కళాశాల యాజమాన్యంపై మండిపడ్డారు. విద్యార్థినిలు అస్వస్థకు గురయ్యారని తల్లిదండ్రులు చూడటానికి వస్తే చివాట్లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. సమస్య బహిర్గతం కాకుండా కళాశాల యాజమాన్యం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోతే సమస్య రాదనే ఉద్దేశ్యముతో ఈ విధంగా కళాశాల యాజమాన్యం ప్రవర్తిస్తుందని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ కళాశాల యాజమాన్యంపై స్పందించి విద్యార్థినీలకు తగిన న్యాయం చేకూర్చాలని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపించారు. పరీక్షల సమయంలో విద్యార్థినిలకు పరీక్ష సమయంలో ఈ విధంగా కావటం దురదృష్టకరమని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- బాసర ఎస్సై గణేష్ లాడ్జి యజమానులకు హెచ్చరిక



**చట్టం, బాసర :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే వారికి ఉపేక్షించేది లేదని ఆదివారం బాసర సబ్ ఇన్స్పెక్టర్ గణేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు బాసరలో గల ప్రతి లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీ చేసి లాడ్జిలో వచ్చే వారి ఆధార్ కార్డుతో పాటు వారిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవాలని, అదేవిధంగా అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను లాడ్జిలో అనుమతించవద్దని లాడ్జి యజమానులకు బాసర ఎస్సై తెలిపారు. విస్తృత తనిఖీలు చేపట్టగా వీరి వెంట పోలీసులు తదితరులు ఉన్నారు.

## తూప్రాన్ శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ భూమ్





**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ భూమ్ అనే కార్యక్రమాన్ని ఘణంగా నిర్వహించారు. మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో, విద్యార్థులలో నైతికవిలువలు పెంపొందించి, తల్లిదండ్రులను, కుటుంబంలోని పెద్దలను గౌరవించాలి, వృద్ధాప్యంలో వారికి సేవచేయాలని తెలియజేసే ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు. ఈ కార్య క్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు తను తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి, పూజించి, వారియొక్క ఆశీస్సులు పొందారు. ఈ కార్య క్రమంలో కొంపలి జోన్ ఏజీఎం రమణరావ్, అర్.ఐ చక్రి, జోనల్ కోఆర్డినేటర్ రవి, పాఠశాల పిన్సిపల్ రామకృష్ణారావ్, డీన్ అశోక్, సి అండ్ ఐకాన్ ఇంచార్జ్ రాజేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేంద్ర పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**చట్టం ఆర్మూర్:** విద్యార్థులకు ప్రాథమిక దశనుండే క్రమశిక్షణతో పాటు విజయం పట్ల అవగాహన కల్పించాలని తద్వారా సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి శివారులోని అల్ఫోర్స్ నరేంద్ర పాఠశాలలో శనివారం రోజు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. నరేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి స్థానిక అల్ఫోర్స్ నరేంద్ర పాఠశాలలో బ్లూమ్ పేరుతో నిర్వహింపబడినటువంటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా అవసరమని క్రమశిక్షణతోటే అన్ని విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి విజయం సాధించి వారికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్న విద్యా విధానం చాలా ప్రశంసనీయమని, విద్యా సంస్థల్లో అమలుపరుస్తున్న విద్యావిధానాలు చాలా గొప్పనైనవని చెప్పారు. విద్యాసంస్థల అధినేత అధినేత డా.వినరేందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్యనందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలపడుతున్నామని అన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావలసిన వనరులతో పాటు అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ సమాజాభివృద్ధికి దోహదపడుతున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన వచ్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పరీక్షలకు ఎంపిక చేస్తూ వారిని సమాజంలో అగ్రగామిగా నిలుపుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు విజయం పరంపరను కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి వివిధ ప్రతిభా పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మాదిగల నమ్మకం కోల్పోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- వర్గీకరణ చట్టానికి అసెంబ్లీలో చట్టబద్రత కల్పించాలి
- ఇందల్వాయి మండల ఇంచార్జ్ G నాగభూషణం మాదిగ




**చట్టం ఇందల్వాయి :** ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును నిరసిస్తూ ఇందల్వాయి మండల కేంద్రంలో జరుగుతున్న నిరసన దీక్షలను MRPS నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల ఇంచార్జ్ జి నాగభూషణం మాదిగ పర్యవేక్షించారు. ఈ దీక్షకు MEF రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (MEF) జిల్లా కమిటీ సంఘీభావం తెలపడం జరిగింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ MEF నాయకులు పాల్గొన్నారు. జి నాగభూషణం మాదిగ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం పీఠం ఎక్కిందే మాదిగలను మోసం చెయ్యడానికి అన్నట్లు ఉందన్నారు. ఎందుకంటే ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే ఇంకో వైపు డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం జరిగింది. డా. షమిం అక్తర్ ని ఏకసభ్య కమిషన్ చైర్మన్ గా నియమించి, రిపోర్ట్ తీసుకొని అది శాస్త్రీయంగా లేదని మంద కృష్ణ మాదిగ నుంచి వినతి వస్తే మళ్ళీ ఒక నెల రోజులు గడువు పెంచి మళ్ళీ అదే రిపోర్ట్ ను యధాతధంగా పెట్టడం అంటే మాదిగలను మోసం చెయ్యడమే అవుతుందని తెలిపారు. ఆ తర్వాత బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో మార్చ్ 12 నాడు వర్గీకరణ చట్టం తీసుకొస్తామని చెపారు. ఆ తర్వాత మాల సంఘాల ఢిల్లీ వెళ్లి మల్లి కార్జున్ ఖర్గే ని, RPI అధ్యక్షులు, ఎంపీ రాందాస్ హతవలెని కలిసి వర్గీకరణ చట్టాన్ని తెవొద్దు అని చెప్పడంతో అలాగే సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి డా. షమిం అక్తర్ రిపోర్టును రద్దు చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకే మార్చ్ 12 నాడు రావాల్సిన బిల్లు మార్చ్ 17 కు జరిగింది. ఆ తర్వాత మార్చ్ 18 నాడు బిల్లు పెడుతామని కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇలా ప్రతి సారి మాదిగ సమాజాన్ని మోసం చేస్తే మాదిగలు ప్రభుత్వానికి దూరం అవుతారని హెచ్చరించడం జరిగింది. ఇందులో కొంత మంది మాదిగ జాతి ద్రోహులు చేరి మాదిగ జాతిని అయోమయానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ జి నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ డిచ్పల్లి ఇంచార్జ్ దప్పు నరసయ్య మాదిగ, చంద్రాయన్ పల్లి కిష్టయ్య మాదిగ, మహిళ విభాగం జాతీయ నాయకురాలు పెద్దోళ్ల యమునా మాదిగ, జాతీయ నాయకురాలు సత్య అక్క, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తెడ్డు ప్రభాకర్ మాదిగ సంపత్ లక్ష్మణ్ మాదిగ నామల గంగాధర్ మాదిగ తెడ్డు ఎర్రన్న అబ్బాయి మాదిగ, చాట్ల బుర్రన్న మాదిగ, తెడ్డు మహేందర్ మాదిగ, సున్నపల్లి గన్నారం సాయిలు మాదిగ, రంజిత్, లింగాపూర్ మాదిగ, గన్నారం శీను, రిచుపల్లి మండల ఎంఆర్పిఎస్ నాయకులు, గరక సాయికుమార్ మాదిగ, మండల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం న్యూస్ మోస్రా :** స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను బాన్సువాడ నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత స్పీకర్ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ గత ప్రభుత్వం దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి దళితులను అవమానించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితున్ని స్పీకర్గా చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకో లేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ జంగం గంగాధర్, జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మైనారిటీ జిల్లా అధ్యక్షులు కాలేక్. కృష్ణ రెడ్డి, అధికార ప్రతినిధి గుడాల నగేష్, నార్ల సురేష్ గుప్తా, ఎజాస్, షాహబ్, గొల్ల వెంకన్న నందు, నార్ల రవీందర్, గోపాల్ రెడ్డి, అలీమొద్దీన్ బాబా, సాయిలూ, జహీర్, నందు సెట్, మోతిలాల్, లింగమేశ్వర్, రవీందర్ రెడ్డి, నర్సుగొండ, గౌస్, ఖమ్రుద్దీన్, వెంకటేష్, మన్నన్, రాజేష్, నగేష్, శ్రీనివాస్, ఇలియాస్, మొయిన్, నార్ల ఉదయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక లారీ పట్టివేత




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని గోదావరి నది వద్ద ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక లారీ తరలించడంతో తనిఖీలు భాగంగా బాసర ఎస్సై గణేష్ నెంబర్ టిఎస్ 16 యుసి 4478 నెంబర్ గల ఇసుక లారీని ఆదివారం పట్టుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్కు తరలించామని వారు తెలిపారు. అంతకుముందు వాహనాల తనిఖీలు భాగంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహన చోదకులు శిరస్రానం లేనివారు త్రిబుల్ రైడింగ్ వాహనాలకు కలిగి ఉన్న లైసెన్స్ ఇన్సూరెన్స్ అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేనిచో నూతన రూల్స్ ప్రకారం జైలు మార్గమే ఉంటుందని వాహన చేతకులకు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వారు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఉదయం సాయంత్రం ప్రతిరోజు వాహన తనిఖీలు ప్రైవేటు ప్రభుత్వ వసతి గ్రహాలు తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరి వెంట పోలీసు బృందం తదితరులు ఉన్నారు.

## పంట పొలాలను ఎండనివ్వం... రైతాంగాన్ని ఆదుకుంటాం...



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకుంటానని ఆయకట్టు పంట పొలాలకు సాగునీటిని అందించి సమృద్ధిగా పంటలు పండేందుకు తక్షణ చర్యలు తీసుకుంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఆదివారం రేవల్లి కెనాల్ ద్వారా చొప్పదండి నియోజకవర్గం నుండి వచ్చే నీటిని కెనాల్ దుస్థితిని పరిశీలించారు. సంబంధిత అధికారులకు నీటి వినియోగం సాగు విధానాలు పై చర్చించారు. రైతాంగానికి నీరు అందించి పంటలను ఎండనివ్వకుండా రైతాంగాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో శనగరపు చంద్రయ్య (85) గుండెపోటుతో ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మానకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, ఆదివారం చంద్రయ్య, కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రయ్య జ్ఞాపకాలు కేసీఆర్ ని పొగుడుతూ పెద్ద కొడుకు నాకు పించన్ ఇస్తున్నాడు, అని, రైతుబంధు పథకం గురించి గొప్పగా చెప్పేవారని రసమయి బాలకిషన్ గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును ఆపిందని, మళ్లీ వస్తుందని చంద్రయ్య చెప్పేవారని బాలకిషన్ అన్నారు. ఈ పరామర్శలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సొసైటీ చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పులి కోట రమేష్, మాజీ సర్పంచ్ గోపు విజయకుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొయ్యడ పరశురాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, ల దిష్టిబొమ్మ దగ్ధం

- చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం, శంకరపట్నం :** అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల అనుచ్చితంగా అమర్యాదగా ప్రవర్తించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి లు ఏకవచనంతో మాట్లాడిన వైఖరికి నిరసనగా ఆదివారం శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ద స్పీకర్ పదవిలో ఉన్న బలహీన వర్గాలకు చెందిన నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్, పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుచిత వాక్యాలు చేస్తూ అమర్యాదగా ఏక వచనంతో పవర్తించిన తీరు, మాట్లాడిన మాటలు అహంకారనికి నిదర్శనం ఒక్క దళితుడు స్పీకర్ స్థానంలో ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదు ఇప్పటికైన మీ తీరు మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మండల నాయకులు బిసి సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, కిషన్ యూత్ కాంగ్రెస్ విభాగం టౌన్ మైనారిటీ అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల అందజేత



**చట్టం,న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఆదివారం జరిగిన చింతకుంట క్రికెట్ లీగ్ సీసన్ టోర్నమెంట్ లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ని ఉమ్మడి మండలాల మాజీ రైతు కోఆర్డినేటర్ పిట్ల శ్రీరాములు, ఏఎంసీ డైరెక్టర్ వంగసాయి గౌడ్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈరపురం గంగాధర్, టౌర్నమెంట్ నిర్వహకులు గుడిపల్లి రంజిత్ రెడ్డి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని చింతకుంట గ్రామ క్రికెట్ లీగ్ సీజన్ విజయవంతం చేశారు. పిట్ల శ్రీరాములు, వంగ సాయగౌడ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనమని గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రికెట్ టోర్నీలు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడాల్లో మునుముందు జాతీయ అంతర్జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు క్రీడాకారులకు గ్రామస్తులకు టోర్నమెంట్ నిర్వాహకులు గుడిపల్లి రంజిత్ రెడ్డికి క్రీడాకారులకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేదు –ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

- షాద్ నగర్ లో 7వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు
- మాదిగల న్యాయం సాధించే వరకు ఉద్యమం ఆగదు–ఎమ్మార్పీఎస్ స్పష్టీకరణ
- ఎస్సీ వర్గీకరణ హామీ అమలు చేయాలి-పెంట నోళ్ళ నరసింహ మాదిగ డిమాండ్




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేసి, ఉద్యోగాల్లో మాదిగలకు అన్యాయం చేస్తుండడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంట నోళ్ళ నరసింహ మాదిగ పేర్కొన్నారు. శనివారం షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు జోగు నాగభూషణం మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెంట నోళ్ళ నరసింహ మాదిగ మాట్లాడుతూ...సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ, ఆ హామీని అమలు చేయకుండానే టీచర్ ఉద్యోగాల నియామకాన్ని పూర్తి చేసి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.

**రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేదు**

"ఒకవైపు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటిస్తూ, మరోవైపు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయడం దారుణం. రిజర్వ్ ఉద్యోగాలన్నీ మాల సామాజిక వర్గానికి కట్టబెట్టేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు. మాదిగలు ఇప్పటికే ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల్లో మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డిని మాదిగలు ప్రశ్నించాలి" అని నరసింహ మాదిగ స్పష్టం చేశారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు - నరసింహ మాదిగ హెచ్చరిక**

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని నరసింహ మాదిగ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ, బొబ్బిలి పాండు, జోగు నాగభూషణం, విట్యాల యాదగిరి మాదిగ, జోగు శ్రీశైలం మాదిగ, ఎల్లంపల్లి శ్రీను మాదిగ, ఆగిరాల హరీష్ మాదిగ, పాండు మాదిగ, ప్రేమ్, నితిన్ మాదిగ, వినోద్ మాదిగ, కుమార్ మాదిగ, మధు మాదిగ, శివశంకర్ మాదిగ, దోలరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో అలరించిన అష్టావధానం



**చట్టం, బాసర :** చదువుల తల్లి పుణ్యక్షేత్రమైనా బాసరలోని శారద నగర్ లో గల కోటి పార్థివ లింగస్తూప సాహితి ద్వాదశ జ్యోతిర్లింగ మందిరం హాల్లో ఆదివారం విశాఖపట్నం వాస్తవ్యులు ప్రముఖ అవదానులు బొల్లా ప్రగడ శశిశర్మ చే నిర్వహించిన అష్టావధాన ఆద్యంతం ఆకట్టుకుంది. నిర్వాహకులు,పద్యకవులు, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ కవి, శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికనాథశర్మ నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంకు సంచాలకులుగా పద్యకవులు బొందిడి పురుషోత్తమరావు, ప్రాశ్నికులుగా డా.కోవెలశ్రీనివాసాచార్యులు(నిషిద్ధాక్షరి),కదారి దశరథ్ (సమస్యాపూరణం), బి. వెంకట్ (దత్తపది), పీసర శ్రీనివాస్ గౌడ్ (వర్ణన), గంగుల చిన్నాన్న (న్యస్తాక్షరి), కొండూరు పోతన్న (ఛందోభాషణము), జాదవ్ పుండలీక్ రావు పటేల్ (ఆశువు), బసవరాజు (అప్రస్తుతప్రసంగం) లతో ఈఅష్టావదానం జరిగింది . ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా వాస్తవ్యులు కవి, పండితులు, సమస్యా పృచ్ఛక పద్య వశంకర కంది శంకరయ్య, కవులు, కళాకారులు, సాహితి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అలరించిన సాంస్కృతిక నృత్యాలు

**చట్టం:** బాసర జ్ఞాన సరస్వతి క్షేత్ర విలసిత శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము సరస్వతి స్తూప, కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము నందు ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. హైదరాబాద్ శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వారిచేత నిర్వహించిన బాలికల నృత్యాలను అవధాని బోల్లాప్రగడ శశి శర్మ, కంది శంకరయ్య, సంచాలకులు బొందిడి పురుషోత్తం రావు, అష్టావధాన పృచ్ఛకులు, పద్య కవులు డా కోవెల శ్రీనివాస చార్యు. బి .వెంకట్, జాధవ్ పుండలిక్ రావు పాటిల్, కదారి దశరథ్, గంగుల చిన్నన్న, కొండూరు పోతున్న, బసవరాజు, పీసర శ్రీనివాస్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు సంధ్య అంబిక నాథ శర్మ దంపతులు తదితరులు అభినందించారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం.. రక్షించిన పోలీసులు



**చట్టం, నవీపేట్ :** నిజామాబాద్ శివాజీ నగర్ కు చెందిన బియ్యాని వంశీకృష్ణ అనే యువకుడు ఆదివారం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న సమయంలో అటుగా ఉన్న పోలీసులు యువకుడిని పట్టుకొని పోలీస్ ఠాణాకు తరలించారు.యువకుడికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పోలీసులు యువకుడిని ఆయన తల్లిదండ్రులకు అప్పగించారు.


## నూతన దంపతులకు ఆశీర్వచనం

- మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని భైంసా పట్టణంలో గల హరియాలి ఫంక్షన్ హాల్ లో పాంగ్రి శాంకర్ అన్న కూతురు వివాహానికి ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు శ్ర భోస్లే నారాయణ్ రావు పటేల్ హాజరై నూతన వధవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన నవవదు వరుల దంపతులకు నిండు నూరేళ్లు సుఖశాంతులతో తమ దాంపత్య జీవితంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా సుఖమయంగా ఉండాలని కోరుతూ తమ దివ్యమైన ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చేంద్రే, ముత్యం రెడ్డి, శరత్ డోంగ్రే తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా చేతుల తల్లి పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పుణ్య నది గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి (60) ఉన్న మృతదేహం లభ్యమైనట్లు బాసర పోలీసులు తెలిపారు ఈ మేరకు ఆత్మహత్య చేసుకున్న గోదావరి నది పై నుండి దూకి వ్యక్తిని గుర్తించిన రచయితగాడు సాయంతో మృతదేహాన్ని బాసర పోలీసులు వెలికి తీసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు బాసర ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**చట్టం, ముప్కాల్ :** మండలం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం రోజు ఉదయం మండల కేంద్రంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ దిష్టి బొమ్మలను మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో దగ్దం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణం

- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో 23 కోట్ల రూపాయలతో ప్రస్తుతం సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. ఆదివారం భైంసా మండలంలోని కుంసర, కామోల్, మాటేగాం, గ్రామాల్లో 44 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దశ లవారీగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. పంట పొలాలకు వెళ్లడానికి రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో బాలాజీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తానన్నారు. కామోల్ గ్రామంలో పోచమ్మ ఆలయ రోడ్డుకు 10 లక్షల రూపాయలు, మాటేగాం లో కొరడి గణపతి ఆలయానికి వెళ్లే రోడ్డు కు 28 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా కుంసర గ్రామంలో సి సి రోడుకు ఆరు లక్షల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువ తో సత్కరించి, స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్,భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, సాంవ్లీ రమేష్,పండిత్ రావ్ పటేల్ మాజీ వైస్ ఎంపీపీలు గంగాధర్, నర్సారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు, శ్యామ్ రావు పటేల్, మధుసూదన్ రెడ్డి, హైమద్, నాయకులు ప్రతాప్ సింగ్, అశోక్, మహేందర్, సాయి, సత్యనారాయణ, దత్తుపటేల్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల ;** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో 1కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ నకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో గుంతలు చేసి మట్టి తరలించడాన్ని గమనించి ఆసుపత్రి వైద్యులను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆధునిక వసతులతో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా కవరేజీని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని అన్నారు.

ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి పథకం ప్రజలకు ఉపయోగపడలేదు అన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వీడి అంకిత భావంతో పనిచేసి ప్రజలకు సేవా దృక్పథం తో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి,పూర్తి స్థాయి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందకు కృషి చేస్తానన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు.

## ముస్తా బాద్ మండలం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నూతన కమిటి ఎన్నిక



**చట్టం. ముస్తా బాద్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నూతన కమిటీని ఆదివారం స్థానిక జీకే ఫంక్షన్ హాలోఎన్నుకోవడం జరిగింది. ముస్తాబాద్ డబ్లూజే ఐ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులుగా మేకర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కరెడ్ల రాజ్ కిరణ్ రెడ్డి, కోశాధికారిగా ఎరుపుల రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ , రాష్ట్ర కార్యదర్శి శివనాత్రి ప్రమోద్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్ట్ లపై అక్రమంగా కేసులు పెడుతుంటే ఆదుకోవాల్సిన అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులందరికి ఇండ్లు, హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పి వాటి ఊసే మరిచిపోయారంటు ఎద్దేవా చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ వర్కింగ్ జర్నలిస్ట్ ల విషయంలో తాత్సారం చేయడం సమంజసం కాదన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులపై అనవసరంగా కేసులు నమోదు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఇంచార్జి గంగు సతీష్, గౌరవ అధ్యక్షులు అబ్రమేని దేవేందర్, గౌరవ సలహాదారులు కర్ణాల శ్రీశైలం, లింగంపల్లి రాజేష్, కొల్లూరి సంతోష్, దుబ్బాక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే సహించేది లేదు : ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణ పరిధిలో ఉన్న రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలను జిల్లా పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి ఆదివారం తనిఖీ చేస్తూ లాడ్జి నిర్వాహకులకు వచ్చిపోయే అతిథులకు సంబంధించి వారి ఆధార్ కార్డులో ఉన్న వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని మీ మీ లాడ్జీలకు సంబంధించిన లగ్జరీ బుక్స్ లో ప్రతిదీ క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా లాడ్జి యజమానులకు పనిచేసే సిబ్బందికి లాడ్జిల్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలతో పాటు నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవర్ని కూడా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బాసరలో ఇఫ్తార్ విందు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శారద నగర్ లో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకరోజు ఇఫ్తార్ విందు ముధోల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విట్టల్ రెడ్డి నేతృత్వంలో ముస్లిం సోదరులకు శారద నగర్ మసీదు వద్ద సాయంత్రం రకరకాల పండ్లతో ఇఫ్తార్ విందును అందజేశారు. అనంతరం పవిత్ర మాసం రంజాన్ పండుగ శుభ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టి ఉపవాస దీక్షలు చాలా పవిత్రంగా ఉంటాయని వారికి భగవంతుడు వ్యాపార రీత్యా అన్ని కోణాల్లో లాభం కలిగించి సుఖశాంతులతో ఉండాలని కోరుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణరావు, సుధాకర్, ప్రశాంజిత్, అగ్రి ముస్లిం, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక పై నిర్మల్ జిల్లాలో కార్యశాల నిర్వాహన



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ( ఒకే దేశం ఒకే ఎన్నిక ) కార్యవాహ నిర్వహణ జిల్లా కన్వీనర్ అచ్యుత్ రావ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఒకే ఎన్నిక నిర్వహణ ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చుల మిగులు, నిరంతర అభివృద్ధి వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామానికి ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న 2029 లో కేంద్ర ప్రభుత్వం "ఒకే దేశం ఒకే ఎన్నిక" (వన్ నేషన్ వన్ ఎలక్షన్) ను తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, పడిపెల్లి గంగాధర్, చిన్నారెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్ రావు, శ్రీనివాస్, అశోక్, సాయినాథ్ తో పాటు మండల కన్వీనర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ విహారలో ప్రారంభమైన భీమ్ జ్ఞాన దీక్షలు



**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పట్టణంలోని సోఫీ నగర్ లో గల బుద్ధ విహార వద్ద ఆదివారం నుండి వచ్చే నెల ఏప్రిల్ 15 వరకు చేపట్టేవారు అందరూ హాజరై బౌద్ధ గురువులు సూచనల మేరకు అందరూ హాజరై భీమ్ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా భీమ్ దీక్షలు పాల్గొనే వారికి బౌద్ధ గురువులు పలు సూచనలు అందించారు. నూతన వస్త్రంతో పాటు ఒకే పూట భోజనం చేస్తూ బుద్ధ వందన ధర్మవందన సంఘ వందన ఇలా అనేక బౌద్ధ చరిత్రలు అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతిరోజు తరగతులు ఉంటాయని జ్ఞానోదయం కోసం వ్యవహారం కుటుంబ సభ్యుల నుండి నెల రోజులు దూరముంటు ఎటువంటి ఆలోచనలు చేయకుండా సున్నితమైన జ్ఞాపకశక్తిని కలిగించుకోవడం కోసం ఈ భీమ్ దీక్షలు చేపట్టడం జరిగిందని బుద్ధి విహార నిర్వాహకులు పేర్కొన్నారు.

## పద్యకవి వెంకట్ కు డాక్టర్ ఆఫ్ తెలుగు లిటరేషర్ అవార్డు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ ప్రధానకేంద్రానికి చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, ఉపన్యాసకులు, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు, నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల సారెగ స్టూడియోలో జరిగిన, సినీసంగీత విభావరి, కవిసమ్మేళనము, అవార్డుల ప్రదానోత్సవములో డాక్టర్ ఆఫ్ తెలుగు లిటరేషర్ అవార్డు 2025 ను ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ చైర్మన్, డా.ఆలూరి విల్సన్, ప్రముఖ సినీనటులు పసునూరి శ్రీనివాస్ ,సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరిండెంట్ డా పీవీపి అంజనీకుమారి ,స్పెషల్ పోలీస్ ఆఫీసర్, సినీసింగర్ ప్రేమారెడ్డి, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షురాలు , మెలొడి, రొమాంటిక్ సింగర్ డా.యన్ ఇందిర చేతులమీదుగా అందుకున్నారు. ఇదే వేదికపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జరిగిన కవిసమ్మేళనములో "నేటి సమాజానికి ఆదర్శ మహిళలు" అన్న శీర్షకపై రాగయుక్తంగా తెలుగు పద్యాలను ఆలపించారు. సాహితీ పద్యాలాపన అవార్డును స్వీకరించారు. వివిధ తెలుగు సాహిత్యసేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు వచ్చినట్లు వెంకట్ తెలిపారు.జాతీయ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమాల్లోబుడిగె సాహితీ, కొండ్ర తరంగిణి, వేముల రాధారాణి, కామంచి శారద, కే.సుధారాణి, యం.భాగ్యశ్రీ, పి.లక్ష్మీప్రసన్న, ఏ.లావణ్యపటేల్, యం.ఉషారాణి, కే.అమీనా ఆర్,జ్యోతి, కవితా జైన్, బి.మాధురి చౌహాన్, జి.బ్రాహ్మణి, బి. వరలక్ష్మీ, కే. విజయ, టీవీ మాణిక్య లక్ష్మీ,కే. వరలక్ష్మీ, పూజాగుప్త, డా.మేడిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని, వెంకట్ ను అభినందించారు. కాగా వెంకట్ గత 31సంవత్సరాలుగా 1994 నుండి ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలో సంస్కృతముతో పాటు తెలుగుభాషపై సాహిత్య సేవలను అందించుచున్నారు.సాంస్కృతిక కళా సామాజిక, ఆధ్యాత్మిక పరమైన కార్యక్రమాలను ఇప్పటికి నిర్వహించుచున్నారు.నిర్మల్ జిల్లా తెలంగాణ రచయితల వేదిక, నిర్మలభారతిలకు ప్రధాన కార్యదర్శిగా, కవియాత్రకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా, వ్యాఖ్యాతగా, కొనసాగుతున్నారు ఇప్పటివరకు వెంకట్ 752 అవార్డులను అందుకున్నారు. అని కవి పిసర శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## కనిపించుట లేదు..



**చట్టం రామగుండం కమిషనరేట్:** మార్కండేయ కాలనీ, గోదావరిఖని కి చెందిన సాయిని శ్రీలక్ష్మి గత కొద్ది కాలం నుండి మానసిక అనారోగ్యం కారణంగా బాధపడుతుంది , నిన్న అనగా 1503 25 సాయంత్రం 8 గంటల సమయంలో బ్యాగ్ తీసుకొని ఇంట్లో వారికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది. చుట్టుపక్కల వెతికిన, బంధువుల ఇంట్లో వెతికిన దొరకలేదు అని,తన తమ్ముడు సాగి శ్రీపతిరావు ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సోనియా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.(పై ఫోటోలోని వ్యక్తి కనిపించిన ఎడల పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు) గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్,ఇన్స్పెక్టర్ 1 8712656516, ఇన్స్పెక్టర్ 2 8712656517 Dial100 కు తెలుపగలరు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

- **గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనరెడ్డి**



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని లోని కాకతీయ జూనియర్ కళాశాల అడ్డగుంటపల్లిలో 10వ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించి సైబర్ మోసాలు, మహిళపై నేరాలు, రాబోయే పరీక్షల్లో ఆత్మవిశ్వాసం, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే రోడ్ ప్రమాదాలు,ఆరోగ్య ప్రమాదాలు... తదితర అంశాలపై గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ. ఇంద్రసేనరెడ్డి అవగాహన కల్పించారు

## ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంలో బాసర కార్యకర్తలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా మహేశ్వర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో చేపట్టగా ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తదితరులకు బాసర మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వంగా కలిసి సన్మానం చేసిన..... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్ రావు, ముధోల్ మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్, బాసర బీజేపీ మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్, బూత్ అధ్యక్షుడు సూర్య వంశీ సిద్దు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద జాతర పెద్దాపూర్ మల్లన్న జాతర



**చట్టం న్యూస్ కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద మల్లన్న బోనాల జాతర వివిధ రాష్ట్రాలు వివిధ జిల్లాలనుండి భారీగా తరలివచ్చిన మల్లన్న భక్తులు భక్తి శ్రద్దలతో స్వామివారికి బోనాల సమర్పించి నిలువెత్తు బంగారం బెల్లంతో మల్లన్నస్వామికి మొక్కలు చెల్లించుకున్న భక్తులు అధికసంఖ్యలోప్రజలు జాతరలో పాల్గొని స్వామివారి రథ ఊరేగింపు లో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా ఆక్వా మెరైన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



**చట్టం, వనస్థలిపురం :** వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్వా మెరైన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కందాళ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమ వద్ద రెండు స్విమ్మింగ్ పూల్స్ అందుబాటులో ఉన్నాయని, అందులో ఒకటి పిల్లలకు మరియు మహిళలకు ప్రత్యేకంగా ఉందని తెలిపారు. మరియు ఇక్కడ స్నూకర్స్, గన్ షూట్స్, ప్లే స్టేషన్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఏప్రిల్ 15 వరకు 50% తగ్గింపు ఇస్తున్నట్లు, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కందాళ వెంకటరెడ్డి సూచించారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు


- **4 ట్రాక్టర్లను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లు ఉపేందర్, లచ్చన్న, సిబ్బంది తో కలిసి నిన్న రాత్రి జైపూర్ మండల పరిధిలోని రామారావు పేట గోదావరి నుండి గ్రామానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి 04 ట్రాక్టర్లు, 04గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన ట్రాక్టర్ డ్రైవర్స్ ను విచారించ గా కొన్ని రోజుల నుండి వారు ట్రాక్టర్ యజమానుల ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాం అని తెలిపారు. పట్టుబడిన వ్యక్తులను,04 ఇసుక ట్రాక్టర్లను తదుపరి విచారణ నిమిత్తం జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## ప్రశాంత్ కు శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు

- **సరిత హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన ప్రశాంత్**
- **ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు.... ప్రశాంత్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** అంబరాన్ని అంటిన జిల్లా పాత్రికేయుని జన్మదిన వేడుకలు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నగరనిజం జిల్లా పాత్రికేయులు ప్రశాంత్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తోటి మీడియా మిత్రులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మిత్రుల సమక్షంలో మరొక కేకును కట్ చేయించారు.ఉదయం నుండి పాత్రికేయునికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ స్నేహితులు, పాత్రికేయులు, రక్తసంబంధికులు, చిన్ననాటి స్నేహితులు ఇలా ప్రతి ఒక్కరు ప్రశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సరిత హాస్పటల్ యాజమాన్యం ప్రశాంతపై ఉన్న అభిమానంతో కేకు పై దేవుడని పేరు రాయించి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. బ్రదర్ శేఖర్ ప్రశాంత్ కుమార్ తలపై చేతి పెట్టి ప్రార్థించారు. భార్య పిల్లలను బ్రదర్ శేఖర్ దీవించారు. ప్రశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారు దేవుడు మిమ్ములను దీవించును గాక అని, మీరు మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని మీరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్నేహితుల, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని స్నేహితులు బంధువులు రక్తసంబంధీకులు తోటి పాత్రికేయులు కోరుకుంటున్నామన్నారు.జన్మదిన సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ ఇంట్లో కుటుంబ సభ్యునిగా భావించి నా జన్మదిన వేడుకలకు విచ్చేసి రోజంతా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించిన అమ్మానాన్నలకు, కుటుంబ సభ్యులకు, పెద్దలకు, తోటి పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## దేశవ్యాప్తంగా కుల జనగణన చేసి అన్ని రంగాల్లో బీ.సీల వాటా బీసీలకు ఇవ్వాలి



**చట్టం కోరుట్ల :** మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనతో పాటు కులగణన చేపట్టి బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య ఉద్యోగ చట్టసభలలో రిజర్వేషన్లను అమలు చేయాలని ధనుంజయ నాయుడు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో దశరథ్ అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధనుంజయ నాయుడు మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా బడికి గుడికి భూమికి దూరంగా నెట్టివేయబడ్డ బీసీ కులాలకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమన్యాయం దక్కలేదన్నారు. ఎస్సీఎస్టీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు దక్కేలా రాజ్యాంగం ద్వారా రక్షణలు కల్పించినట్లు బీసీలకు విద్య వైద్యం ఉపాధి రంగాలతో పాటు చట్టూ సభల్లో ఎలాంటి రాజ్యాంగ పరమైన రిజర్వేషన్ లు కల్పించకుండా అగ్రవర్ణ ఆధిపత్య ప్రభుత్వాలు కుట్రలు చేస్తునే ఉన్నాయన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన రాజకుటింబీకుడైన విపి సింగ్ 1990లో మండల్ కమీషన్ సిఫార్సుల ప్రకారం బీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పిస్తే హిందూమతం గురించి మాట్లాడే బీజేపీ,అగ్రకులాలు బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడమే కాకుండా, సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసి రిజర్వేషన్లు అమలు కాకుండా చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు కలుపుకొని 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు కొనసాగించాలనీ ఇచ్చిన నాటి తీర్పును అడ్డం పెట్టుకొని బీసీలకు అన్ని రంగాల్లో సమానత్వపు హక్కులను ఇవ్వకుండా కుట్రలు చేయడమే కాకుండా,50శాతం రిజర్వేషన్లు మించకూడదనీ ఉన్న సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెట్టి,బీసీననీ చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం 2019లో గుట్టు చప్పుడు కాకుండా అగ్రవర్ణాల పేదల పేరుతో 103వ రాజ్యాంగ సవరణ చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారు. సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఇవ్వడం సామాజిక న్యాయం అంటూ గతంలో ఇచ్చిన 50 రిజర్వేషన్ల పరిమితిని దాటి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కలుపుకొని ఇప్పుడు 60శాతంగా చేసిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు బీసీ కుల జన గణన చేయమంటే చేయననీ మొండికేస్తూ మెజారిటీ హిందువులైన బీసీలకు ద్రోహం చేయడానికి సిద్ధ పడుతుందన్నారు. ఇట్టబోయిన ఉమామహేష్ మాట్లాడుతూ మతం పేరుతో బీసీల ఓట్లు దండుకొనీ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బీసీ కుల జన గణన చేసేంత వరకూ, సకల రంగాల్లో మనమెంతోమనకంతా వాటా చట్టం ప్రకారం కల్పించేంత వరకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేయాలన్నారు. ఇతర బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తుందన్నారు. సహాయ కార్యదర్శి డి.జి. నరేంద్ర ప్రసాద్, శంకర్, గీతపనివారల సంఘం, ఏ. ఐ. టీ. యూ.సీ, జాతీయ మహిళా సమాఖ్య, వ్యవసాయకార్మికసంఘం, ప్రజాసంఘాల నేతలు సాయిలు గౌడ్ ,J.లక్ష్మి, కే.నర్సమ్మ, బి.అనసూయ కృష్ణ,నిమ్మల నర్సింహ, దామోదర్ రెడ్డి,బాపు రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీ.సీ కుల గణన చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభినందనీయం అన్నారు, స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టం చేయడాన్ని అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ముందుకు రావాలన్నారు. ఈ చట్టాన్ని కేంద్రానికి పంపిన వెంటనే మోడీ ప్రభుత్వం ఆమోదించి బీసీల పక్షపాతిగా ఋజువు చేసుకోవాలన్నారు. బీసీ చట్టాన్ని ఆమోదించకపోతే బీసీ హక్కుల సాధన సమితి రూపొందించే భవిష్యత్తు కార్యాచరణలో బాగస్వాములం అవుతామన్నారు. అనంతరం జిల్లా సమితిలో గౌరవ అధ్యక్షులుగా C.H.థశరథ, అధ్యక్షులుగా బాపురాజు, ప్రధాన కార్యదర్శిగా జి.కృష్ణలను, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జి.నర్సమ్మ, నరేంద్ర చారి, డి.జంగయ్య, టి.యాదయ్య గౌడ్, T.రాములు గౌడ్, రాజేశ్వరీ, డి.యాదగిరి, సుర వెంకటయ్య, బాచుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆర్మీలో చేరి దేశసేవ చేయాలి : జిల్లా కలెక్టర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** యువత ఇండియన్ ఆర్మీలో చేరేందుకు అవకాశాన్ని వినియోగించుకోవాలని, దేశానికి సేవలందించేందుకు యువతకు మంచి అవకాశం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ ...దేశానికి సేవలందించేందుకు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో చేరేందుకు రిక్రూట్ మెంట్ ప్రక్రియ ఎంతో దోహదపడుతోందన్నారు. మెదక్ జిల్లాలోని యువతీ యువకులు ఇండియన్ ఆర్మీలో చేరి సేవలందించేందుకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ద్వారా అవకాశం కల్పించిందన్నారు. దీనిలో భాగంగా ఇండియన్ ఆర్మీ అనివీర్ రిక్రూట్ మెంట్ 2025-2026 రిక్రూటింగ్ సంవత్సరానికి అగ్నివీర్ కోసం ఈనెల 12వ తేదీ నుంచి www.joinindianarmy.nic.in వెబ్ పోర్టల్ లో ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగిందని ఇండియన్ ఆర్మీలో చేరడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమను తాము నమోదు చేసుకోవచ్చని... విషయాలపై ఆయా కార్యాలయాల నుంచి వెబ్ సైట్ లో అభ్యర్థించేందుకు అధికారిక వెబ్ సైట్ లో జాయిన్ ఇండియన్ ఆర్మీ వెబ్ పేజీ www. joinindianarmy.nic.in లింక్ తో నోటిఫికేషన్ను పోస్టు చేయడం జరిగిందన్నారు. అగ్నివీర్ 2025-2026 సంవత్సరానికి ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ www. joinindianarmy.nic .in, hhttp:// www.joinindianarmy.nic.in లో విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. దీనికి సంబంధించి ఎంపిక ప్రక్రియకు 17.5 నుంచి 21 సంవత్సరాలు వయస్స ఉండి... 8, 10, ఇంటర్మీడియట్ (12వ తరగతి), ఐటీఐ, పాలిటెక్నిక్ ఉత్తీర్ణత (కేటగిరీల వారీగా మార్పులుంటాయి.) అని పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ లో కామన్ ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని... ఫిజికల్ ఫిట్ నెస్ టెస్టు (ఈఎఫ్టీ), రన్నింగ్, బీమ్ (పుల్ అప్స్), నైన్ ఫీట్ డిచ్ , జిగ్ జాగ్ బ్యాలెన్స్ పరీక్షలు ఉంటాయని దీంతో పాటుగా ప్రవేశ పరీక్ష, శారీరక దృఢత్వ వైద్య తదితర పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. మెరిట్ జాబితా ప్రకారం మొత్తం పనితీరు ఆధారంగా తుది ఎంపిక ఉంటుందన్నారు. దీనిలో ఎంపికైన అభ్యర్థులకు అధికారికంగా శిక్షణ అండ్ ఇండక్షన్ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ రిక్రూట్ మెంట్ కు సంబంధించి భారత పౌరులై ఉండాలని.. యూఎన్ఎమ్ వైవాహిక స్థితిలో ఉండాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. దేశానికి సేవలందించేందుకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ఎంతో దోహదపడుతోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాలకు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, సికింద్రాబాద్ 04027740059 సంప్రదించాలన్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా స్వీట్ వన్ (సంప్రదాయ రుచులు) షోరూమ్ ప్రారంభం





- **ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల**

**చట్టం, వనస్థలిపురం :** వనస్థలిపురం డివిజన్ పరిధి సచివాలయనగర్ లోని రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర ఉన్న శ్రీ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షోరూమ్ ను సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనన్య నాగన్న మాట్లాడుతూ.. యాజమాన్యం నాణ్యతతో కూడిన స్వీట్లు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. వనస్థలిపురంలో షాపు ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శంకర్ నారాయణ మాట్లాడుతూ.. 199 రూపాయలకు ఎవరు కేజీ స్వీట్లు ఇవ్వలేరని, అలాంటి పరిస్థితుల్లో తాము కేవలం 199 రూపాయలకే పది రకాల స్వీట్లు ఇస్తున్నామని తెలిపారు. ఇది ప్రారంభోత్సవ ఆఫర్ కాదని, ముడి పదార్థాల ధరలో పెరుగుదల లేనంతవరకు తాము 199 రూపాయలకే కిలో స్వీట్ అందజేస్తామని తెలిపారు. తక్కువ ధరకు అందిస్తున్నామని క్వాలిటీలో తేడా ఉంటుందని అపోహపడొద్దని, తాము 30 ఏళ్ల నుంచి 100% అత్యుత్తమ నాణ్యతతో స్వీట్లు తయారు చేస్తున్నామన్నారు. తాము క్వాలిటీలో రాజీ పడేది లేదని, అత్యాధునిక కిచెన్ లో అత్యంత నాణ్యతతో, నిపుణులైన వంట మాస్టర్లు స్వీట్లు తయారు చేస్తారని తెలిపారు.తమవద్ద 150 రకాల స్వీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తాము కోల్ కతా, ఒడిశా, విజయనగరం, కాకినాడ, రాజమండ్రి, మరియు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి నైపుణ్యం ఉన్న మాస్టర్లను పిలిపించి స్వీట్లలో కొత్త రుచులు పరిచయం చేస్తున్నామన్నారు. డబ్బులు ఎంతో అమూల్యమైనవని, బ్రాండ్ అంటే కాస్ట్ కాదు.. బ్రాండ్ అంటే టేస్ట్ అని ఒక నినాదంతో తాము స్వీట్లను పరిచయం చేస్తున్నామన్నారు. మన ఇంట్లో అమ్మ చేతి వంట ఎలాగైతే ఉంటుందో, తమ వద్ద స్వీట్లు కూడా అమ్మ చేసిన వంటల లాగే ఉంటాయని తెలిపారు. వివాహాది శుభకార్యాలకు తమ వద్ద స్వీట్లు కొనుగోలు చేసి మంచి రుచిని ఆస్వాదించి తమను ఆశీర్వదించాలని శంకర్ నారాయణ కోరారు. స్వీట్ వన్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్వీట్ షాప్ గా చేయాలనేది తమ లక్ష్యం అన్నారు. తమను ఆదరించి నెంబర్ వన్ గా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో తమకు నాలుగు బ్రాంచ్ లు కూకట్ పల్లి, చింతల్, వనస్థలిపురం, నిజాంపేటలో ఉన్నాయని, ఈ సంవత్సరం చివరి వరకు నగరవ్యాప్తంగా 15 బ్రాంచీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, ప్రజలకు నిర్వాహకులు శంకర్ నారాయణ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, పలువురు నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ వ తరగతి విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు రాయండి

- **ఈ నెల 21 నుండి రాష్ట్ర వ్యాప్తమూగ పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి వారి కోసం కొన్ని జాగ్రత్తలు**



1. ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవండి.
2. తెల్లవారు ఝూమున 4.30 లకు నిద్రలేవండి.
3. మనసులో ఆందోళన లేక ప్రశాంతం గా వుండండి.
4. ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి.
5. ఉదయం 4.30 to 6.30 వరకూ చదవండి. మధ్యలో కాస్త ఎక్సర్సైజ్ (యోగ, ధ్యానం) చేయండి
6. ఒక అరగంట విశ్రాంతి తీసుకోండి.
7అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించండి.
8. తర్వాత పుస్తకం (main points) తిరగెయ్యండి
9. పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి.
10. ఉదయం 8.30 కల్లా దూరం వారు, 8.45 కల్లా దగ్గర వారు పరీక్షకు బయలుదేరండి. 8:30 నుండి తొమ్మిదిన్నర వరకు గంట సేపు ఎవరితో మాట్లాడకండి
11. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి. తోటి విద్యార్థులతో మాట్లాడకండి
12. ప్రశాంతం గా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతో వెళ్ళండి.
13. ఉపాధ్యాయులు (Invigilators) చెప్పే సూచనలు గమనించండి.
14. జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.
15. ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి.
16. బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి.
17. తప్పులు,కొట్టివేతలు లేకుండా వ్రాయండి.
18. రాసేటప్పుడు,ప్రశ్న నెంబరు,సెక్షన్ రాయండి.
19. జవాబు అవ్వగానే గీత కొట్టండి.
20. మరొక ప్రశ్నకు ఉపక్రమించండి.
21.. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా వ్రాయండి.
22. చివరకు,తెలియని ప్రశ్నలు , ఛాయస్ ట్రై చేయండి.
23. గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి
24. చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.
25. తప్పులు, ప్రశ్న నెంబర్లు సరి చూడండి.
26. Map, graph booklet తర్వాత దారం తో కట్టండి.
27. ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏది వదలకుండా పూర్తి చేయండి.
28. వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి. అన్ని పరిశీలించాక తృప్తి గా బయటకు రండి.
29. జరిగిన పరీక్షలలో పొరబాటున ఏదైనా తప్పు రాస్తే దానినే పట్టుకుని వేళ్ళాడకండి..
30. నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి,ఒక గంట నిద్రించండి.
31. తరువాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి.
32. బొమ్మలు, గ్రాఫ్ పేపర్ మీద పెన్సిల్, మ్యాప్ పెన్ తో గుర్తించండి.
33. బుద్ధిమంతులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి.
34. చక్కని వి జయాన్ని అందుకుని అమ్మ, నాన్నల మరియు మీ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవర్చగలరు

**కామిడి సతీష్ రెడ్డి బయాలజీటీచర్ ములుగు పల్లి**
**ఉన్నత పాఠశాల భూపాల్ పల్లి జిల్లా 9848445134**

## టిఆర్ఎస్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

- **జగదీష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**
- **ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్**



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం గాంధారి మండల కేంద్రంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ పదవికి రాజీనామా చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## 15 రోజుల ముందే వార్షిక లక్ష్యాన్ని సాధించాం



**చట్టం రామగుండం :** 2024 25 సంవత్సరానికి 36 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 15 రోజుల ముందే సాధించినందుకు జిఎంఆర్జీవన్ లలిత్ కుమార్ ఓ సి ఫైవ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె చంద్రశేఖర్ కి అందరూ ఆఫీసర్లకు యూనియన్ నాయకులకు సూపర్వైజర్లకు ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
17.03.2025


# చింతకుంట గిరీశం రెడ్డి జీవన గమనం

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో గుడిపల్లి గిరీశం రెడ్డి పుస్తక చింతకుంట ఉచిత అనాధ వృద్ధాశ్రమంలో ఆశ్రమం వ్యవస్థాపకులు ఐటి మోహన్ పుస్తక రూపంలో జీవన గమనం అనే పుస్తకం రచించి నలుగురి పెద్దల సమక్షంలో సన్మానించి అందజేశారు కొన్ని విషయాలు మన చట్టం పత్రిక ద్వారా గిరీశం రెడ్డి జీవన పుస్తకంలో కొన్ని విషయాలు జననం: 1949 జులై 2న చింతకుంట గ్రామములో రికార్డు ప్రకారం, పెద్దలు చెప్పిన దాని ప్రకారం 1949వ సంవత్సరం డిసెంబర్ నెలలో సుబ్రమణ్య షష్ఠి ముందర తల్లి గుడిపల్లి గంగవ్వ, తండ్రి: శ్రీ వెంకయ్య పెంచినది గుడిపల్లి రాంబాయి, భర్త కీ.శే. ఎల్లయ్య, నేను సంవత్సర ప్రాయం ఉన్నప్పుడు నాకు జ్వరం వచ్చినది. ఆ కాలంలో ఎక్కువగా దేవుల్ల దగ్గరకో, మజీదులకో పిల్లలని ఎత్తుకొని పోయేవారు. నన్ను మా అమ్మమ్మ మా అమ్మతో నిజామాబాద్లో కల గురుద్వార సిక్కుల పవిత్ర మందిరం తీసుకెళ్ళారట. అక్కడ జ్వరంతో బాధపడుచున్న నన్ను చూసి ఒక బాబా దగ్గరకు వచ్చి మంత్రము వేసి ఈయన ప్రతిభవంతుడయితాడు ఎందుకు భయపడుతున్నారు. అని అన్నాడట! అంతే నాకు తెలిసిన తర్వాత మా అమ్మమ్మ నాతో చెప్పినది. నన్ను గారాబముగా పెంచినది. నా తల్లి నా మూడు సంవత్సరముల ప్రాయంలో చెల్లెలుకు జన్మనిచ్చి కనుమూసినది దుఃఖముతో ఉన్న మా అమ్మమ్మ (ఆయి) నన్ను, నా చెల్లెలిని చూచుకొనసాగినది. నెల లోపున చెల్లెలు కన్నుమూసినది. 1952 కల్ల బురుజు వద్ద కొత్త ఇల్లు మా పాలివారు కలుపుకొని నిర్మాణం చేసినారు. తర్వాత గృహప్రవేశము జరిగినది. మా



నాన్న చందూరు నుండి ఇల్లరికం వచ్చినారు. అమ్మ వియోగం నాన్నకు కష్టం కలిగించినది. రెండవ పెళ్లికి మా అమ్మమ్మను అడిగాడు. తర్వాత పెద్దలతో పంచాయితి పెట్టించాడు. పెద్దల సమక్షములో పెళ్లి ప్రస్తావన వచ్చినది. పెద్దలు మా ఆయిని అడిగారు. అప్పుడు అయి "నా మనవడి పెళ్లి చేసిన తర్వాత నీ పెళ్లి చేస్తాను అన్నది". అందరు విస్తుపోయారు! భవిష్యత్తును ఆలోచించి చెప్పిన అతిగోప్యమైన నైజం. మొదటి సారి చింతకుంట నుండి గ్రామ సర్పంచ్, గుడిపల్లి గంగారెడ్డి లక్ష్మారెడ్డి గార్లు మహారాజుకు సహయం చేసినారు అట్లే తిమ్మపురం నుండి, పెద్దగారి సాయన్న, ఈత్తం మైశయ్య ఇతరులు మారాజు వద్దకు వచ్చెవారు. ప్రతి పనికి మారాజు కొత్త నోట్లు కూలిగా ఇచ్చేవారు భజన కార్యక్రమంలో చింతకుంట నుండి లింగాల నారాయణ గౌడ్ గంగాగౌడ్, వడ్ల గ్యానయ్య పూజారి చాల వీరన్న ఇతరులు చాల పాల్గోనేవారు.

తర్వాత యెడ్ల లక్ష్మణ్ సర్పంచ్ ఇందూరు గంగారెడ్డి మారాజుకు సేవ చేసి సప్త: ఉత్సవం జరిపించేవారు 1984వ సంవత్సరం చైత్రమాసం శుద్ధ షష్ఠి రోజున మారాజు చెన్నమ్మ కోరి వద్ద భక్తుల చేతిలో పరమపదించి నారు. అక్కడే ఆయన సమాధికలదు ప్రతి సంవత్సరం చైత్రశు ద్ధషష్టి రోజున, ఆరాధన అన్నదానం భజనలు జరుగుతాయి. మహరాజు గతించిన తర్వాత చింతకుంట, వెంకాగౌడ్ లింగాల గంగాగౌడ్ కార్యం నడిపినారు. నేను కూడ భాగసామ్యమైతిని తర్వాత వెంకాగౌడ్ కుమారుడు యం.పి.టి.సి అంజాగౌడ్ లింగాల గంగాగౌడ్తో కలిసి ఉత్సవాలు చేశారు నేను కూడ వారితో పాలు పంచుకోనేవాడిని 2015 నుండి గ్రామస్తులు, గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇతరులు కలిసి కార్యం చేసినారు ఈ ప్రదేశంకు దారి కాలినడక లేక, సైకిల్ ఎక్కుతు దిగుతు బండ్లత్రోవ మారాజు చేయించాడు మంచి దారి కొరకు 2017, 2018 జే.సి.

బి తో గాట్ రోడ్డు నిర్మాణం చేసుకోన్నాం చింతకుంట సర్పంచ్ కర్మంగళి విమల లింగారెడ్డి, ఇతర భక్తులు కలిసి వొర్రెలు, వద్ద పైపులు వేసి కారు వెళ్ళే విధంగా దారి చేసినాము అట్లే, చెర్వువరకు 2 కి?మి రైతుల విరాళం, ప్రభ్వుత్వ సహాయంతో మొరం రోడ్డు వేసినాము ఇక వెలుతురు కోసం 4 సం. "జనరేటర్" వాడినాము డిజిల్ ఖర్చులు ఎక్కువ వచ్చేవి నేను నా మిత్రడు పోతుగంటి గోపాలరెడ్డి హైదారాబాద్ గారు 1 లక్ష సహాయంతో ఆరంబించి నాము కరెంటు పైరవి కొంత మంది దాతలు చందాలు ఇచ్చినారు. కరెంటు డిపార్టుమెంట్ వారు 8 లక్షలు కట్టుమన్నారు. పోచారం సురేందర్ రెడ్డి గారి సహాయ సహకారాలకు కరెంటు తెచ్చుకునామ్ "నా మాట"నేను జన్మించిన తర్వాత ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని చేసిన కర్మలు మనతో వెళ్ళిపోతే తర్వాత తరాల వారికి మన గురించి ఏమి తెల్వదు. మన ఋషులు మనకు వారి రచనల ద్వారా ఎన్నో విషయాలు, జ్ఞానం గురించి వ్రాశారు. కావున, నేడు మనం తెల్సుకోన గల్గుతున్నాము. మన సంస్కృతి, మన గ్రామం, మన కాలం నాటి సంగతులు భావితరాల వారికి తెలియజేసే బాధ్యత మనకుంది. అందుకే నా "ఆత్మకథ" వ్రాయాలని నిశ్చయంతో వ్రాశాను. నా విద్యా గురువులు పూజ్యులు జి. రాంకోటి రెడ్డి గారి ఆశీస్సులతో దీనిని మొదలు పెట్టి మొదటి కాపిని వారికి ఇచ్చితిని. వారు దీనిని చూసి ప్రసన్నుడైనాడు. అట్లే ఈ కార్యక్రమం నెత్తిపై వేసుకొని పుస్తకరూపం ఇచ్చిన ఆయిటి మోహన్ కి నా కృతజ్ఞతాభినందనలు దీని కూర్పు చేసిన సంజీవ్, మా ఉపాధ్యక్షులు ఎమ్. బాలగంగాధర్ రావు, గౌరవ అధ్యక్షులు సంగారెడ్డి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ ఆదేశాల మేరకు రాజీవ్ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభ మర్యాదలను మంట గలిపారు. అని డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ ఒక దళిత నాయకుడు సభాపతిగా ఉండడం ఇష్టం లేక వారు ఓర్వలేక దళిత నాయకులపై మరియు దళితులపై చిన్నచూపు చూస్తున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మరియు నాయకుల తీరును నిరసిస్తూ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్నం చేసి దళితుల పట్ల ఇంకెప్పుడు ఏ నాయకుడైనా దళితుల గురించి మాట్లాడాలంటే భయపడే విధంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం దిష్టిబొమ్మ దహనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భైంసాలు విషాదం

- 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా పైసా పట్టణంలో పులి నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న కదం కోమల్ (14) బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న భైంసా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాలికను భైంసా ఏరియా ఆసుపత్రి మార్చూరిలో ఉంచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. మృతికి గల కారణాలను పూర్తి వివరాలు వివరిస్తామని వయస పోలీసులు ఒక ప్రకటనలు వెల్లడించారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్షాలు

- కోరుట్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**చట్టం న్యూస్ కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజా సంక్షేమ పథకాలను ప్రతిపక్ష పార్టీలు విస్మరిస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం రోజున స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సులను పెట్రోల్ బంకులు ఇతర కొన్ని సంస్థలను మహిళా సంఘాలకే అప్పజెప్పిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలియజేశారు.అంతేకాకుండా విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సరించిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షనను ఇప్పించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇలా మహిళలు విద్యార్థులు కార్మిక కర్షకులతో పాటు అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నేతలు నాయకులు అనవసరమైన విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమం, ప్రజల అభివృద్ధికి ప్రభుత్వంతో సహకరించాలని ప్రతిపక్ష పార్టీ నాయకులనుద్దేశించి మాట్లాడారు.

## కాంగ్రెస్ శ్రేణుల నిరసన ...

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి పట్టణంలో ఆదివారం కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అసెంబ్లీలో జగదీష్ రెడ్డి ,కేటీఆర్ సభ్యత్వాలను రద్దు చేయాలని కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు పండ్ల రాజు, కామారెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివా బీసీ సెల్ అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## అనగారిన దళిత బహుజన వర్గాలకు దిక్సూచి మహాత్మ జ్యోతిరావు పూలే



**చట్టం రామగుండం :** అనగారిన దళిత బహుజన వర్గాలకు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు దిక్సూచి లని గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్ అన్నారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పట్టణంలోని పూలే అంబేద్కర్ విగ్రహాలకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్ లతో కలిసి,పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం, మాట్లాడారు ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచిన పూలే అంబేద్కర్లు త్యాగానికి ప్రతిరూపాలని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల రిజర్వేషన్ అనుభవిస్తున్న దళిత అనగారిన బహుజన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను, మర్చిపోవడం బాధాకరమన్నారు, దళిత బహుజన వర్గాలను చైతన్యవంతం చేయడం కోసం పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం గొప్ప కార్యక్రమం అన్నారు మహానీయుల ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన, కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ కాంపెల్లి సతీష్, గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాసిపాక రాజమౌళి, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు,రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సీనియర్ నాయకులు, రామగిరి రమేష్, ఎక్కిరాల రమేష్ వెంకటేష్, జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డి సాయిబాబా మందిరం 29వ వార్షికోత్సవంలో శ్రీ శివ సుబ్రహ్మణ్యస్వామి మహా యాగం"



**చట్టం రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలోని శ్రీషిర్డి సాయిబాబా మందిరం 29వ వార్షికోత్సవంలొ నిర్వహించిన లోకకళ్యాణార్థం "శ్రీ శివ సుబ్రహ్మణ్యస్వామి మహా యాగం" కన్నులపండువగా జరిగింది. బ్రహ్మర్షి గట్టు నరహరి శర్మావధాని ఆధ్వర్యంలొ 4 గురు వేదపండితులతొ " శ్రీ శివ సుబ్రహ్మణ్యస్వామి మహాయాగం" నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. సాయి మందిర చైర్మన్, తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు" కలియుగ దైవం శ్రీసాయినాథుని ఆశీస్సులతొ ఈ వార్షికోత్సవంలొ, లోకకళ్యాణార్థం, మన ప్రాంత అభివృద్ధికి, ప్రజల సంక్షేమంకోసం, 108 పుణ్యదంపతులచే " శ్రీ శివ సుబ్రహ్మణ్య స్వామి యాగం"లొ భక్తులు అధిక సంఖ్యలొ పాల్గోని, విజయవంతం చేశారని, ప్రతి సంవత్సరం కూడా సాయినాథని సన్నిధి లొ నిర్విఘ్నంగా, నిరాటంకంగా యాగం నిర్వహించడం గొప్ప అదృష్టం అని, ఈ రోజు యాగం విజయంవంతంకు సహకరించిన భక్తులకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలొ కార్యదర్శి కలవేని మల్లేషం, పూజారి రాంపెల్లి.శ్రీనివాస్ శర్మ, కె.సాంబయ్య, యం.లింగమూర్తి, కె.కె.స్వామి, సిరికొండ కోటి, యం.తిరుపతి, కె.జనార్ధన్, చందు, ఎం.రాము, పి.విజయ్, పవన్, డి.శ్రీలత, జి.సునీత, స్వరూప, ఎ. శోభ, భాగ్య, కె. ప్రవల్లిక తదితరులు పాల్గోన్నారు.

## పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా గుండు లక్ష్మణ్




**చట్టం నారాయఖేడ్ :** పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి చెందిన గుండు లక్ష్మణ్ నియమితులయ్యారు.ఈ మేరకు ఆయన ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన నియామకం పట్ల స్థానిక ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ప్రస్తుతం కల్హేర్ మండలంలోని మార్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు.ఈయన అధ్యక్షత పట్ల పిఆర్టీయు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు అధ్యక్షులు కార్యదర్శులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## MRPS జాతీయ ఉపాధ్యక్షుడు యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో దీక్ష



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కమిటీ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తున్న తీరును ఖండిస్తూ నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన రోజు నుండి మాదిగలు మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగిందని అనుకుంటున్నా సందర్భంలో ఏబిసిడి వర్గీకరణ చేస్తానని మాట తప్పి గ్రూప్ ఫలితాలు విడుదల చేసి మాదిగలను మాదిగ ఉప కులాలను మోసం చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసానికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మెదక్లో నిరసన దీక్ష చేయడం జరుగుతుంది. ఈ నిరసన దీక్షలో MRPS జిల్లా ఉపాధ్యక్షులు ఎరుపుల పరమేష్ మాదిగ, మాసాయి పేట మండల అధ్యక్షులు మొగలిగుండ్ల ప్రభాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు దాతర్ పల్లి బిక్షపతి మాదిగ, ..కార్యదర్శి చిన్నోళ్ల భాస్కర్ మాదిగ, కార్యవర్గ సభ్యులు మొగిలి గుండ్ల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఓన్నాజిపేట్ లో తండ్రిని చంపిన తనయుడు



**చట్టం ధర్పల్లి.** ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నజీపేట గ్రామంలో శనివారం రాత్రి పది గంటల సమయంలో, కురుమ పాలెపు చిన్న మల్లయ్య 65 అనే వ్యక్తిని అతని కుమారుడు పాలెపు మధు 33, మల్లయ్య భార్య లక్ష్మి 60, వఆస్తితగాదాలు ఆర్థిక లావాదేవీల విషయంలో తండ్రితో గొడవపడి తాగిన మైకంలో తండ్రిని గొంతు నులిమీ బీరు సీసాతో కడుతపై బలంగా మోధడంతో తండ్రి మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు ధర్పల్లి సీఐ బిక్షపతి ఎస్సై రామకృష్ణ తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి పత్రం అందజేత



**చట్టం రామగుండం :** సింగరేణి వ్యాప్తంగా థర్డ్ పార్టీ కోల్ కాంప్లింగ్ మజ్దూర్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 103 మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2024 ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడంపై రామగుండం నియోజకవర్గ నాయకులు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తో కలిసి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ద్వారా టెండర్ పొందిన ప్రభుత్వరంగ సంస్థ ఈపీటీఆర్ కంపెనీ నుండి సబ్ కాంట్రాక్టు పొందిన కేసీఎస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకపోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈపీటీఆర్ కంపెనీ అధికారులను పలు మార్లు సంప్రదించినా స్పందించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ ఆఫ్ ఎంప్లాయర్గా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు కార్మికుల వేతనాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు రూ.15వేల నుంచి రూ.21వేలు వేతనం రావాల్సి ఉండగా కేవలం రూ.3వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన వేతనాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకుని వెంటనే వేతనాలు చెల్లించేందుకు ఈపీటీఆర్ కంపెనీ, కేసీఎస్ కంపెనీ, సింగరేణి అధికారులు పై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా కొడుకుకు ప్రాణదానం చేయరూ...

- కొడుకు ప్రాణం కోసం తల్లిడిల్లుతున్న తల్లిదండ్రులు
- ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** బతుకుదెరువే దినదిన గండం అన్నట్టుగా ఉంది.కూలో నాలో చేసుకుంటే కానీ దీనం గడవని దుస్థితి వారిది.. దానికి తోడు దిరాజ్ కు బ్రెయిన్ సంబంధమైన వ్యాధితో బాధపడుతూ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్ సికింద్రాబాద్ లో కంపె దిరాజ్ చికిత్స పొందుతున్నాడు..ధీరజ్ వ్యాధి నయం కావాలంటే లక్షలు కావాలంటున్నారు. వైద్యులు... కంపె దిరాజ్ తల్లిదండ్రులు గొర్ల కాపరి గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కంపె భరత్ కుమారుడు ధీరజ్ కు ఇప్పటికే నాలుగున్నర లక్షలు ఖర్చు అయ్యాయని ధీరజ్ తండ్రి కంపె భారత్ తెలిపారు...ఇక ధీరజ్ వైద్యానికి లక్షలెట్టా తెచ్చేది అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుడి ప్రాణం ఎలా నిలిపేదని తల్లిదండ్రులు బాధ పడుతున్నారు. ఈ విషయమే గ్రామంలో ప్రతి ఒక్కరి మనసున్న ప్రతి ఒక్కరినీ కదిలిస్తున్నది.. అయ్యో అనేలా చేస్తున్నది..కంపే భరత్ కుమారుడు కంపె ధీరజ్ కు వైద్యం చెపించాలని, బాగు చేయించాలనుకుంటున్న ఆ తల్లిదండ్రులు దీనంగా దాతల సాయాన్ని అర్థిస్తోంది...దయగల మారాజులు తమకు తోచిన సహాయాన్ని అందించి తన కుమారుడి వైద్యానికి అదుకోవాలని చేతులు జోడించి వారు కోరుకుంటున్నారు..వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రగోతంపల్లి గ్రామానికి చెందిన యువకుడు చందు రెడ్డి తెలిపిన దాని ప్రకారం ,అదే గ్రామానికి చెందిన కంపే భరత్ కొడుకు కంపె ధీరజ్ కు దురదృష్టవశాత్తు బ్రెయిన్ కి వాపు వచ్చి హైదరాబాదులోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ధీరజ్ చికిత్స పొందుతున్నాడు. ధీరజ్ తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకొని ఒకవైపు కూలి పని మరో వైపు గొర్ల కాపరిగా పనిచేసిన డబ్బులతో ధీరజ్ ను పెంచి పెద్ద చేస్తున్న సమయంలో ధీరాజ్ బ్రెయిన్ కి వాపు వచ్చి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.. ఇలాంటి దయనీయ పరిస్థితి ఎవరికి రాకూడదంటూనే, వారి జీవనోపాధికి, వైద్యానికి ఎవరైనా మనసున్న మానవతావాదులు ముందుకురావాలని తమకు తోచినంత సహాయాన్ని అందించాలి అని చందు రెడ్డి కోరారు ..తమ కుమారుడు ధీరజ్ వైద్య ఖర్చులకు అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.స్థానికులు, ప్రభుత్వం తరపున ధీరజ్ ను అదుకోవాలని కోరుతున్నారు.అలాగే స్వచ్ఛంద సంస్థలు స్పందించి ధీరజ్ కు ఆర్థిక సాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ధీరజ్ బ్రెయిన్ కి వాపు వచ్చి ధీరజ్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ధీరజ్ కు సాయం అందించాలని ముందుకు వచ్చే దాతలు వారి గూగుల్ పే, ఫోన్ పే నెంబర్, 9573185712 (కంపె భారత్), 9701909279 (కంపె ప్రవీణ్) కు తోచినంతగా సహాయం చేయండని కోరుతున్నారు.

## దళితులకు ఇచ్చిన భూములపై దళితులకు న్యాయం జరగాలి...

- దళితుల నుంచి లాక్కున్న భూములు తిరిగి ఇవ్వాలి...
- సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం ఉపాధ్యక్షులు బాబు మహారాజ్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** బంజేరుపల్లిలో సర్వే నంబర్లు 438, 480లో దళితుల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్ష రేట్ ఎదుట బాధితుల అందరం కలిసి నిరసన తెలిపిన ఫలితం లేకుండా పోయింది. బంజేరుపల్లి గ్రామం సర్వే నెంబర్ (480)లో గల దళితులకు సంబంధించిన కొంత భూమిని ఫంక్షన్ హాల్, క్రీడ ప్రాంగణం నిర్మిస్తామని గత ప్రభుత్వం 3 సంవత్సరాల క్రితం లాక్కుంది. మిగిలిన భూమిని అర్హత కలిగిన వారికి కేటాయించాలని స్థానిక శాసనసభ్యులు హరిశరావు ని కొరగా పట్టా సర్టిఫికెట్స్ లాగా ప్లాట్స్ పంచినట్టు... వట్టి తెల్లకాగితాలను పంచి అమాయకులైన వాళ్ళని మోసం చేసారు. కానీ ఇప్పుడు అదే భూమిని కొంత ఫంక్షన్ హాల్ కట్టడానికి, అది పూర్తికాకుండా క్రీడాప్రాంగణనికి పనికిరాకుండా నిరుపయోగంగా ఉంచారు.గతంలో లాగా ప్రభుత్వాల వైఖరికీ మాటలకు నమ్మి మోసపోయే ప్రసక్తే లేదు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చే ఇందిరమ్మ ఇళ్లని అర్హులైన అగ్రవర్ణ పేదలు,BC, SC లకు ఆ భూమిలోనే ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల రాబోయే ఎన్నికల్లో ఈ రాజకీయ పార్టీల భరతం పట్టేలా ధర్మ సమాజ్ పార్టీ తరుపున వారి ప్రభుత్వాలని ఏర్పడకుండా కోట్లాడుతామణి, బాధితుల ఓట్లు పడకుండా చూస్తామని సూచిస్తున్నాము.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# రామగుండం ప్రాంతం అభివృద్ధి ప్రదాత ...



- రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్
- రామగుండం నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిపై ప్రత్యేక చట్టం వార్త కథనం
- పుల్లూరి నర్సింగరావు....

**చట్టం రామగుండం:**రామగుండం నియోజకవర్గం పరిధిలోని ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గం మైనారిటీ ముఖ్యమైన నాయకులతో కలిసి ఈ ప్రాంత పరిస్థితులను వివరించి మైనారిటీల పూర్తి సహకారం మనకు ఉందని వారికి పవిత్ర పండుగ అయిన రంజాన్ పండుగ ముగిసే లోగా ఒక మంచి కానుకగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞాపన చేయగా వారు స్పందించి ఈ నియోజకవర్గంలో మైనారిటీ ఫంక్షన్ హాల్ ఈద్గా కబ్రిస్తాన్ కోసం రెండు కోట్ల రూపాయలను రాష్ట్రంలోనే మొదటి జీవో గా ఇప్పించి పూర్తి సహకారాలు అందించిన ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యే ను ఈ ప్రాంత మైనారిటీ ముస్లిం సోదర సోదరీమణులు అంతా సాధారణ పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు వివరాల్లోకి వెళితే హైదరాబాద్ లో రామగుండం శాసనసభ్యులు M.S రాజ్ ఠాగూర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి సెక్రటరీ షానవాజ్ ఖాసిం ని రామగుండం నియోజకవర్గం మైనార్టీ ఫంక్షన్ హాల్ మరియు ఈద్గా , కబ్రిస్తాన్ కోసమై నిధులు మంజూరు చేయాలని రామగుండం మైనార్టీ మాజీ అధ్యక్షుడు *కాజా నజీముద్దీన్ మరియు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు వారిని కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. మైనార్టీ సంక్షేమంలో కోసం నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఎప్పుడు ముందు ఉంటారని. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మైనార్టీ ప్రజలు కీలక పాత్ర పోషించారు. మన రామగుండం లో కబ్రిస్తాన్ లో విధి దీపాలు, కాంపౌండ్ వాల్ ప్రారంభంలో ఉంది అది కూడా త్వరలో పూర్తి చేపిస్తున్నారు కొన్ని ఏళ్లుగా గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర నిర్మిస్తున్న మైనార్టీ ఫంక్షన్ హాల్ నీ కూడా పూర్తిస్థాయిలో నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీని నెరవేర్చుకొనుట కోసం రామగుండం నియోజకవర్గం నుండి రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనారిటీల ఇంచార్జ్ అబ్దుల్ గఫూర్ మైనారిటీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా గోదావరిఖని టౌన్ అధ్యక్షులు ఆబిద్ మాజీ అధ్యక్షులు నజీముద్దీన్ రామగుండంయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నజీమ్ సీనియర్ మైనారిటీ నాయకులు ముబీన్ లు కలిసి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ద్వారా తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ షానవాజ్ కాసింను కలిసి రెండు కోట్ల నిధుల గురించి మాట్లాడిన తర్వాత వారు స్పందించి రెండు కోట్ల రూపాయల చెక్కును అందించి రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సోదర సోదరులందరికీ ఎంతో మేలు చేకూర్చారని ఈ మెయిల్ అంతా మన శాసనసభ్యుల ద్వారానే మాకు జరిగిందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంట్లో భాగంగా తెలంగాణ గవర్నమెంట్ రామగుండం నియోజకవర్గం కొత్త షాది ఖానా నిర్మాణం కొరకై రెండు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. మైనార్టీల కోసం అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ కి రామగుండం నియోజకవర్గం మైనార్టీ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానుదీనితోపాటుగా రంజాన్ పండుగ పర్వదినం నాడు ఈ ప్రాంతంలోని శారద నగర్ ఈద్గా వద్ద ఫోరింక్ లైన్ ఈద్గా వద్ద కార్పొరేషన్ సింగరేణి అధికారులను ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆదేశించి ఈ రెండు ఏరియాలో ముస్లింలు రంజాన్ వేడుకలను పూర్తిస్థాయిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవడం కోసం చుట్టూ ప్రహరీ గోడలు ఆ ఏరియాల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి టెంట్లు అలాగే కార్పెట్లు వేయించాలని తెలుపగా ఈ రెండు ఏరియాలను సింగరేణి జనరల్ మేనేజర్ ఆర్జీవన్ డి లలిత్ కుమార్ కార్పొరేషన్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి ఈ నాయకుల సూచనల ప్రకారం వారు అన్ని ఏర్పాటు చేయడానికి పూర్తిస్థాయిలో సమాయత్తమవుతున్నారు ఏది ఏమైనా ఈ రంజాన్ పండుగ ఈ రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సోదరులకు ఒక గొప్ప కానుకగా రెండు కోట్ల రూపాయలను మొట్టమొదటి జీవో గా ఇప్పించి ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఇక్కడ మక్కాన్సింగ్ ఆదుకోవడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది ఎక్కడ నలుగురు ముస్లిం సోదరులు కనిపించిన హలీం షాపుల వద్ద తినుబండారాల కొరకు వచ్చే వారందరూ కూడా ఈ బృహత్తర వివరాలను చర్చించుకుంటూ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న తీరు ఈ రంజాన్ పండుగ యొక్క ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివ కళ్యాణంలో భాగంగా ఆదివారం స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. రాజన్న ఆలయంలో నిర్వహించిన బేరి పూజ, దేవతాహ్వానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి. టిపిటిఎఫ్...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రొగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యాయ భవన్లో జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిన్న శాసనమండలిలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ కోరికలు కోరకూడదు అనడం సోచనీయం, చాలా విచారకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు ఏ హామీలను అయితే ప్రచారం చేసిందో ఆ హామీలన్నీ నెరవేర్చాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పై ఉన్నదన్నారు.మా ప్రభుత్వం రాగానే వెంటనే పెండింగ్ డి ఎ లు చెల్లిస్తామని ,ఆరు నెలల్లోగా పిఆర్సి అమలు చేస్తామని ,పెన్షనర్స్ అందరికీ డీఏలు వెంట వెంటనే చెల్లిస్తామన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఫే రివిజన్ కమిషన్ను వెంటనే ఏర్పాటు చేసి ఆరు నెలల్లోగా అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఈ హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి వాయిదాలు వేస్తూ ఉపాధ్యాయ ,ఉద్యోగుల యొక్క ఆకాంక్షల్ని తుంగలో తొక్కుతున్నారన్నారు. గతంలో ఒక డిఏ ఇచ్చినప్పుడు మార్చి నెలలో కచ్చితంగా ఇంకోటి ఇస్తామని హామీ ఇచ్చారు .ఈరోజు మా వద్ద డబ్బులు లేవని ఉద్యోగులు, ఉపాధ్యాయులు డి ఏ లు ఇతర ఏ ప్రయోజనాల గురించి ఆలోచించొద్దని,అడుగొద్దని , ఒకటో తేదీన జీతాలు మాత్రం ఇస్తామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు హక్కుగా రావాల్సిన డిఏలు, పిఆర్సీలు వెంటనే ఇవ్వాలన్నారు. వారి వైఖరి మార్చుకొని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు, 2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సిని 30% ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలియజేస్తున్నామన్నారు. ఐక్య కార్యాచరణ సమితి ఏప్రిల్ ఒకటి నుండి తమ కార్యాచరణను ప్రకటించిందని ,పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి ఆందోళన విజయవంతం చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, సత్యనారాయణ, శివాజీ, అజీజ్ ,రామ్ రెడ్డి పాపిరెడ్డి ,మంజుల ,ప్రభాకర్ ,రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మోహియొద్దీన్, జానకి రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దిష్టిబొమ్మ దహనం



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు & AMC చైర్మన్ కులకర్ణి సురేష్‌బాబా ఆధ్వర్యంలో స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో TPCC డెలిగేట్ కూనీపూర్ రాజిరెడ్డి, PACS చైర్మన్ సాయి బాబు, మాజీ PACS చైర్మన్ నేమాని వీర్రాజు (బుజ్జన్న), మైనార్టీ నాయకులు భారీ మాజీAMC వైస్ చైర్మన్ గోపాల్, AMC డైరెక్టర్లు పుల్లాజీ , సంతోష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు శంషుద్దీన్, మారుతీ సేట్, పిట్ల సాయిలు, బుద్దె గంగాధర్, కైలాష్, హరి, కాశీరాం, నర్సింగ్, రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకుల శంకుస్థాపన




**చట్టం, బాసర :** బాసర మండల కేంద్రంలోని బాసర కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మమ్మాయి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ధోబి కాలనీ యందు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల సీసీ రోడ్డు ప్రారంభించారు. అలాగే ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క కృషితో అలాగే మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ముందు చూపుతో బాసర మండలమే కాదు నియోజకవర్గంలోని అన్ని మండలాల వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా బాసరలోని ఈ మూడు నెలల్లోని సుమారుగా 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, అలాగే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని బాసర గ్రామంలో సుమారు ఐదు బోర్లు వేయడం జరిగింది. అవి కూడా శారద నగర్, మైలాపూర్ , కొత్తల్ వాల్ గల్లి, యందు మోటార్ వేసి పంపు సెట్ బిగించి వీధుల్లో నిటిని అందించారు. బాసర మండల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే నారాయణరావు పటేల్ కృషితో మరింత ముందు వెళ్తామని ఇట్టి కార్యక్రమం ద్వారా ప్రజానీకానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు దేశాయ్, సంజీవరావు దేశాయ్, బల్కం దేవేందర్, జలీల్ అహ్మద్, మాజీ వార్డు సభ్యుడు నానం సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశలు కాదు ఆశయాల కోసం జీవించాలి



**చట్టం ,కుబీర్ :** కుబీర్ మండలంలోని సౌన గ్రామానికి చెందిన స్వర్గీయ కేంశెట్టి బాబురావు పటేల్ తనకు చెందిన మూడు ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమిని బైంసా పట్టణంలోని వివేకానంద ఆవాసానికి ఆదివారం దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కృతజ్ఞత కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ... ఈ గొప్ప కార్యాన్ని మన ఆశలు జీవితాన్ని తగ్గించవచ్చు! ఆశయాలు మనల్ని చిరంజీవుల్ని చేస్తాయి!! స్వల్పమైన సుఖాల కోసం, ఆశల కోసం అర్రులు చాస్తున్న ఈ కాలంలో ఉన్నతమైన విలువలు ఆశయాల కోసం కొందరు వ్యక్తులు జీవిస్తారు. జీవించడమే కాదు ఆచరించి చూపించి మార్గదర్శకులుగా నిలుస్తారని ఆకోవాకు చెందిన వారే భూదాత స్వర్గీయ బాబురావు పటేల్ అని వారి సేవలు ఎందరికో స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘ్ చాలక్ సాదుల కృష్ణదాస్, వివేకానంద ఆవాస కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు శైలేష్ మహశెట్టివార్, నారాయణ, సభ్యులు శ్యామ్ మందాని, నాగమణి లింగన్న, దామోదర్, వందన, అనిల్, రాజేశ్వర్, భోజన్న, రామకృష్ణగౌడ్, మహిపాల్, అరుణ్ రాజ్, నవీన్, దత్తురాం, లింగారెడ్డి, దేవేందర్, లక్ష్మణ్, బాలాజీ, మాధవ్, సుష్మిత రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**చట్టం జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం శంకుస్థాపన చేశారు. మండల స్థాయి అధికారులు, నాయకులతో కలిసి నూతన పిహెచ్ సెంటర్ కి శంకుస్థాపన చేశారు. అనంతరం బుగ్గారం మండలానికి చెందిన 12 లక్షల 87 వేల రూపాయల విలువ గల 39 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలలో పీఆర్ ఏఈఈ మహేందర్ రెడ్డి, బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, తాండ్ర అశోక్ రావు దేశవేణి శంకర్, జంగా శ్రీనివాస్, రహమాత్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

- బిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** తెలంగాణ లో దళితులను గౌరవించని పార్టీ బిఆర్ఎస్. అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దళిత స్పీకర్ ని అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని శాసనసభకు హాజరుకాని కేసీఆర్ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శాసనసభ్యుడు గుంతకల్ల జగదీశ్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మలను చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి, ఏకవచనంతో మాట్లాడుతూ ఆగౌరవపరిచి, శాసనసభ సంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు, జగదీష్‌రెడ్డికి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తా అని చెప్పి మోసం చేసింది కెసిఆర్ ని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య ని అకారణంగా మంత్రివర్గం నుంచి తొలగించి దళితుల మీద ఉన్న అక్కసును చూపింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.దళితుడైన గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిస్తే అధ్యక్షా అని సంబోధించాల్సి వస్తుందని కెసిఆర్ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గుంతకల్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి బహిష్కరించడమే కాకుండా అతని యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగాల గోవర్ధన్, రాజేష్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్ ఎస్టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ,దుబ్బాక అసెంబ్లీ యువజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, జిల్లా మహిళా నాయకురాలు కురుమ లక్ష్మి, సొమ్లు తండ భద్య నాయక్, రాకేష్, రవీందర్ నాయక్, గణ్య నాయక్, భాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అవమాన పరుస్తున్న బిఆర్ఎస్



- జగదీష్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావ్‌ల దిష్టి బొమ్మలు దగ్ధం
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** శాసన సభ స్పీకర్ అయినా టువంటి దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ ని శాసనసభ లో ఈ సభ నీ సొంతం,నీ జాగిరి కాదు అని అహంకారం తో మాట్లాడిన కుచకుంట్ల జగదీష్‌రెడ్డి నీ, అందుకు సహకరించిన కేటీఆర్, హరీష్ రావ్ లను వెంటనే శాసన సభ నుండి భర్తరఫ్ చేయాలనీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ డిమాండ్ చేసారు ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ మరియు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కేంద్రం లో జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావ్ ల దిష్టి బొమ్మను దగ్ధం చేసారు అంతేకాకుండా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుణ్ణి ముఖ్య మంత్రి చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ మాట తప్పడమే కాకుండా ఒక దళితుడు ఉప ముఖ్య మంత్రి అయితే ఓర్వలేక మంత్రి పదవి నుండి తొలగించి దళితులను రెండవసారి మోసం చేసారు అని గుర్తు చేసారు అంతేకాకుండా దళితులకు మూడు ఎకరాల భూమి అని,దళిత బంద్ అని ఇలా అనేకసార్లు దళితులపై వివక్షత చుపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే దళితులపై వున్నా చిత్త శుద్ధితో ఉప ముఖ్య మంత్రి పదవి మరియు శాసన సభ స్పీకర్ పదవి దళిత నాయకులకు ఇచ్చి గౌరవించిందిఅన్నారు అదేవిధంగా అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత పదవి కూడా ఒక దళిత నాయకుడికి ఇచ్చి దళితులపై వున్నా చిత్తశుద్ధి నీ కాంగ్రెస్ పార్టీ తెలియజేసింది అన్నారు దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా సుప్రీం కోర్టు ఆదేశాల తో sc వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. అవినీతి అధికారనికి దోచుకొని దాచుకోవడానికి అలవాటు పడిన ఈ బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన నిరాశ నిస్పృహలో దళితులపై దాడికి దిగడం సిగ్గుచేటన్నారు ఇంకోసారి దళితులపై మరియు మా దళతనాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు, సందబోయిన పరశురాం, సెక్రటరీ కొరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఫిషర్ మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ , యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు నముండ్ల వినోద్, కాల్వ జగన్, కోమ్ము ఎల్లయ్య, గుడిమల్ల మల్లేశం, పాకాల శ్రీకాంత్ రెడ్డి, తాళ్లపల్లి రాజు, అనిల్, శ్రీకాంత్, కర్రె మధు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు కుటుంబ సభ్యులు



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ మండల్ కేంద్రంలో ఏనుగు రవీందర్ రెడ్డి (బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ )మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత వాహన చోదకుడు రమేష్ అక్షయ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఏనుగు మంజులారెడ్డి , ఏనుగు నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆశీర్వదించడం జరిగింది.తదనంతరం కామారెడ్డి నియోజకవర్గం లోని సదాశివ్ నగర్ గ్రామ వాస్తవ్యులు బత్తుల రామ్ రెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి వివాహము సంగీతతో అశోక్ గార్డెన్స్ లోజరిగింది ఈ కార్యక్రమానికి కూడా ముఖ్యఅతిథిగా ఏనుగు మంజులారెడ్డి ,ఏనుగు నిఖిల్ రెడ్డి , మహేందర్ రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో మాసానిశ్రీనివాస్ రెడ్డి D.ద్రోణవల్లి సతీష్ గారు (బీర్కూర్ మాజీ జెడ్పిటిసి రుక్మిణి వితలేశ్వర ఆలయం ధర్మకర్త టెంపుల్ ఫౌండర్ ) బంటు భూమేష్ (ఉద్యమ ఫోరంజిల్లాఅధ్యక్షులు)శ్రీ పెద్ద పట్లోలదేవేందర్ రెడ్డి (బాన్స్వాడ డివిజన్ ఉద్యమ ఫోరంప్రధాన సలహాదారు ) పటాన్ గౌస్ ఖాన్ (ఐకెపి స్టేట్ అధ్యక్షులు)దశరత్ నాయక్ (సిద్దాపూర్ PACs చైర్మన్) కోయగుట్టఅంబర్ ట్రాన్స్పోర్ట్ అధినేత వీరభద్రరావు నారాయణ ఎల్లా గౌడ్ రాజిరెడ్డి వేణు తదితరులు పాల్గొనిఆశీర్వదించడం జరిగింది

## భైంసా పట్టణంలో ఆడిటోరియం – సమగ్ర అభివృద్ధికి అవసరం



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలో ఒక ఆధునిక ఆడిటోరియం నిర్మించడం అత్యంత అవసరం. ఇది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, యువతకు, ప్రభుత్వ కార్యక్రమాలకు, సాంస్కృతిక సంఘాలకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. ప్రస్తుతానికి పెద్ద కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన వేదిక లేకపోవడం వల్ల అభివృద్ధికి అవరోధంగా మారుతోంది. ప్రభుత్వం తక్షణమే ఈ ప్రాజెక్టును ఆమోదించి, నిధులు కేటాయించి, నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి. ఈ ఆడిటోరియం భవిష్యత్ తరాల అభివృద్ధికి పునాది కానుంది అని వారు పేర్కొన్నారు

## ఎస్ జె డబ్ల్యూ ఆర్ జె సి బాసర మండల డైరెక్టర్



**చట్టం, బాసర :** హైదరాబాద్ మహానగరంలోని రీగల్స్ హోటల్ నందు జరిగిన నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ చేతుల మీదుగా బాసర మండల డైరెక్టర్ ఉమ్మయి దయనంద రావు ఆదివారం ఎంపిక కావడంతో ఐడి కార్డు, అనుమతి పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దయానంద రావు మాట్లాడుతూ సమాజ సేవలో నా వంతు పాత్ర తప్పకుండా పోషిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మరియు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి 21 వేల విరాళం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట గ్రామ సమీపంలోని ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి లింగంపేట ఐలాపూర్ గ్రామాలకు చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు ఆదివారం మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు 21 వేల విరాళాన్ని అందజేశారు. గ్రామ సమీపంలోని పెద్దవాగు వద్ద గల మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛంద సంఘాలు కుల సంఘాలు యువజన సంఘాలు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు విరాళాలు ఇస్తున్నారు, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఇందులో బాగానే లింగంపేట గంగపుత్ర సంఘం ఆయిలాపూర్ గంగపుత్ర సంఘాల చెందిన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 21 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు దీంతో ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు దురిశెట్టి అశోక్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు సాయిలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు నారా గౌడ్, మారుతి, ఎల్లమయ, గంగారం, ఆగమయ్య, బాలయ్య, లక్ష్మణ్, రఫీయొద్దీన్, ఆలయ కమిటి సభ్యులు, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM